AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary

epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 19 | శుక్రవారం 18, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




# మూసీ సుందరీకరణ కాదు...
# పునరుజ్జీవం

- మూసీ మురికి నుంచి పేదలను కాపాడుతాం
- మూడు నెలలు కేటీఆర్, హరీష్, ఈటెల అక్కడ ఉంటారా
- వారికి సకల సౌకర్యాలు కలిగించి ఉంచుతాం
- పేదలను తరిమికొట్టేంత దుర్మార్గం చేయలేదు
- మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ బాధితులను హింసించింది మరిచారా
- మీడియా సమావేశంలో వివరణ ఇచ్చిన సిఎం రేవంత్

తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పార్టీలపై ఆయన ఆగ్రమం వ్యక్తం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు వెల్లడించారు. 'మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని ఈ ప్రాజెక్టు తలపెట్టామని అన్నారు.

## అయినను పోయి రావలెను హస్తినకు..

**రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కెటిఆర్ సెటైర్లు**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కామెంట్స్ చేశారు. పైసా పనిలేదు-రాష్ట్రానికి రూపాయి లాభం లేదు.. 10నెలలు - 25 సార్లు - 50 రోజులు.. పోను 25 సార్లు, రాను 25 సార్లు, నీ ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేసి సిల్వర్ జూబ్లీ కూడా చేస్తివి. తట్టా మట్టి తీసింది లేదు..

వార్త 2లో

## తెలంగాణ రైతుల పట్ల కేంద్రం వివక్ష

**పత్తి మద్దతు ధరలపై మండిపడ్డ హరీష్ రావు**

తెలంగాణ రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పత్తికి కేంద్రం చెల్లించే మద్దతు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోవిధంగా ఎందుకు ఉందని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. ఒకే దేశం-ఒకే పన్ను, ఒకే దేశం- ఒకే ఎన్నిక, ఒకే దేశం- ఒకే రేషన్ అంటూ ఊదరగొట్టే కేంద్ర ప్రభుత్వం.. ఒకే దేశం- ఒకే కనీస మద్దతు ధర ఎందుకు ఇవ్వడం లేదు.



వార్త 2లో

## పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షలు

**అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతి కుమారి**



వార్త 2లో

## రేవంత్‌వి తేనె పూసిన మాటలు

మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సిందే

మందకృష్ణ మాదిగ హెచ్చరిక

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మరో ఉద్యమానికి మాదిగ, ఉపకులాలు సిద్ధంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలుచేసే విషయంలో రాష్ట్రం ముందుంటుందని సీఎం అన్నారని గుర్తుచేశారు. కానీ అమలు విషయంలో జాప్యం చేస్తున్నారని చెప్పారు. 'ఎస్సీ వర్గీకరణ అమలులో ఎందుకు జాప్యం చేస్తున్నారు? మాదిగలపై రేవంత్‌వి తేనె పూసిన మాటలు. నమ్మించడంలో ఘనుడు.. మోసం చేయడంలో అంతకన్నా పెద్ద ఘనుడే. వర్గీకరణ అంశంపై సీఎం తాను



ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు. ఎస్సీ వర్గీకరణ విషయంలో పంజాబ్, తమిళనాడు తొలి వరసలో నిలిచాయి. ముందు అమలుచేస్తామన్న రేవంత్ మాటలకు విలువ లేకుండా పోయింది' అని మందకృష్ణ మాదిగ విమర్శించారు.

## మాజీ ప్రధాని హసీనాకు అరెస్ట్ వారెంట్

న్యూఢిల్లీ: అక్షిత ప్రతినిధి :

స్వదేశాన్ని వీడి భారత్ లో తలదాచుకుంటున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై ఆ దేశానికి చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ఐసీటీ ఆఫ్ బంగ్లాదేశ్) అరెస్టు వారెంట్ జారీ చేసింది. నవంబర్ 18వ తేదీ లోపు ఆమెను అరెస్టు చేసి తమ ఎదుట హాజరుపరచాలని ఐసీటీ చీఫ్ ప్రాసిక్యూటర్ మహ్మద్ తజుల్ ఇస్లాం అధికారులను ఆదేశించారు.



## కేటీఆర్‌తో గ్రూప్ 1 అభ్యర్థుల భేటి..

- పరీక్షలు వాయిదాకు విన్నపం
- ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రమే తప్పుల తడక
- దీనికి తోడు రిజర్వేషన్‌లలో కోత
- తమ సమస్యల గోడును వినిపించిన అభ్యర్థులు
- సానుకూలంగా స్పందించిన కెటిఆర్
- దీనిపై న్యాయ సలహా తీసుకుంటానని హామీ
- ఆందోళన చెందవద్దని భరోసా



వార్త 2లో

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో గ్రూప్ -1 అభ్యర్థులు సమావేశమయ్యారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేసేలా సర్కార్‌పై ఒత్తిడి తేవాలని కేటీఆర్‌కు అభ్యర్థులు విన్నవించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల సమస్యలను కేటీఆర్ విన్నారు.




## రాడార్ కేంద్రంపైనా రాజకీయమా

## ఎపిలో ఆ నలుగురు ఐఎఎస్‌లు

### సిఎస్ కలిసి రిపోర్ట్ చేసిన ఆమ్రపాలి , రోనాల్డ్ రోస్, వాణీ ప్రసాద్ , వాకాటి కరుణ

అమరావతి : అక్షిత ప్రతినిధి :

డీవోపీటీ ఆదేశాల మేరకు నలుగురు ఐఏఎస్ అధికారులు గురువారం ఏపీలో రిపోర్టు చేశారు. తెలంగాణ హైకోర్టు డీవోపీటీ ఆదేశాలపై జోక్యం చేసుకునేందుకు నిరాకరించడంతో తెలంగాణ నుంచి రిలీవ్ అయిన ఆమ్రపాలి కాట , రోనాల్డ్ రోస్ , వాణీ ప్రసాద్ , వాకాటి కరుణ ఏపీ చీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్‌ను కలిసి రిపోర్టు చేశారు. మరోవైపు ఏపీ నుంచి రిలీవ్ అయిన ఐఏఎస్ అధికారులు సృజన, హరికిరణ్, శివశంకర్‌లు బుధవారమే హదరాబాద్‌కు వచ్చి సీఎస్ శాంతికుమారికి రిపోర్టు చేశారు.



# అయినను పోయిరావలెను హస్తినకు..

## రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కెటిఆర్ సెటైర్లు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కామెంట్స్ చేశారు. పైసా పనిలేదు–రాష్ట్రానికి రూపాయి లాభం లేదు.. 10నెలలు – 25 సార్లు – 50 రోజులు.. పోను 25 సార్లు, రాను 25 సార్లు, నీ ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేసి సిల్వర్ జూబ్లీ కూడా చేస్తివి. తట్టా మట్టి తీసింది లేదు.. కొత్తగా చేసింది అసలే లేదు.. అయినను పోయి రావాలె హస్తినకు.. అంటూ ఎద్దేవా చేశారు.అన్నదాతల అరిగోసలు.. గాల్లో దీపాల్లా గురుకులాలు.. కుంటుపడ్డ వైద్యం.. గాడి తప్పిన విద్యా వ్యవస్థ.. అయినను పోయి రావాలె హస్తినకు.. మూసి పేరుతో – హైడ్రా పేరుతో పేదోళ్ల పొట్టలు కొట్టి – 420 హామీలను మడతపెట్టి మూలకు వేసి.. అయినను పోయి రావాలె హస్తినకు.. పండగలు పండగళ్లా లేవు.. ఆడబిడ్డల చీరలు అందనేలేవు.. అవ్వా తాతలు అనుకున్న పింఛను లేదు.. తులం బంగారం జాడనే లేదు.. స్కూటీలు లేవు.. కుట్టు మిషిన్లు లేవు.. అయినను పోయి రావాలె హస్తినకు' అంటూ కేటీఆర్ విమర్శలు చేశారు. కాగా పేదల ఇళ్లు కూల్చి.. బిల్డర్లు, వ్యాపారవేత్తలను భయపెట్టి డబ్బు వసూళ్ల కోసమే రేవంత్ సర్కార్ హైడ్రా తెచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. పేదలకు తాము అండగా ఉంటామని, క్షేత్రస్థాయిలో పర్యటించి.. బస్తీలు, కాలనీల్లోని వారి భరోసా కల్పిస్తామన్నారు. ఊష్ట్రం దివాలా తీసిందని ప్రచారం చేస్తూ.. తెలంగాణ పట్ల అందరూ నమ్మకం కోల్పోయేలా.. రేవంత్‌రెడ్డి అసమర్థ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. దిక్కుమాలిన పాలనవల్ల హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయిందన్నారు. లక్షన్నర కోట్లతో చేపడుతున్న మూసీ సుందరీకరణ వెనుక భారీ కుంభకోణం ఉందని, దానికోసం నిధులు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు.

# తెలంగాణ రైతుల పట్ల కేంద్రం వివక్ష

## పత్తి మద్దతు ధరలపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పత్తికి కేంద్రం చెల్లించే మద్దతు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోవిధంగా ఎందుకు ఉందని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. ఒకే దేశం–ఒకే పన్ను, ఒకే దేశం– ఒకే ఎన్నిక, ఒకే దేశం– ఒకే రేషన్ అంటూ ఊదరగొట్టే కేంద్ర ప్రభుత్వం.. ఒకే దేశం– ఒకే కనీస మద్దతు ధర ఎందుకు ఇవ్వడం లేదు. నాణ్యమైన పత్తిని పండిస్తున్న తెలంగాణ రైతు పట్ల ఎందుకీ వివక్ష? గుజరాత్ పత్తికి మద్దతు ధరగా క్వింటాకు రూ.8,257 చెల్లిస్తున్న కేంద్రం.. తెలంగాణకు రూ.7,521 మాత్రమే ఇవ్వడం దుర్మార్గం. గుజరాత్‌కు ఒక నీతి, తెలంగాణకు ఒక నీతా? అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షలు

## అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతి కుమారి




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సచివాలయం నుంచి డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ ఎండీ ముష్రాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ .. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్‌ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎస్ శాంతి కుమారి. టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు జరుగుతుండడంతో.. పరీక్షల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా యాక్టివ్‌గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మహేందర్ రెడ్డి సూచించారు.

# పౌరసత్వ చట్టం సెక్షన్ రాజ్యాంగబద్ధమే

## సమర్థించిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్‌ఏ రాజ్యాంగబద్ధతను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోమిశ్రా ధర్మాసనం 4:1 మెజారిటీతో రాజ్యాంగబద్ధతను సమర్థిస్తూ గురువారం తీర్పును వెలువరించింది. అయితే, న్యాయమూర్తుల్లో జస్టిస్ పార్దీవాలా మాత్రమే రాజ్యాంగ విరుద్ధమంటూ అభిప్రాయం వ్యక్తం చేశారు. విదేశీయులను భారత పౌరులుగా గుర్తించినా.. పదేళ్ల వరకు ఓటేసే హక్కు ఉండదన్నారు. బంగ్లాదేశ్ నుంచి శరణార్థుల రాక అసోం జనాభా సమతౌల్యతను తీవ్రంగా ప్రభావితం చేసిదంటూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఎ రాష్ట్రంలోని అసలైన నివాసితుల రాజకీయ, సాంస్కృతిక హక్కులను ఉల్లంఘించిందని పిటిషన్లు ఆరోపించారు. విచారణ సందర్భంగా సీజేఐ డీవై చంద్రచూడ్ మాట్లాడుతూ అక్రమ వలసలకు అసోం అకార్డ్ రాజకీయ పరిష్కారమని.. సెక్షన్–6ఎ అనేది చట్టబద్ధమైన మార్గమని పేర్కొన్నారు. నిబంధనలు రూపొందించేందుకు మెజార్టీతో కూడిన పార్లమెంట్‌కు ఆ శక్తి ఉందన్నారు.మానవీయ ఆందోళనలను పరిష్కరించడంతోపాటు స్థానికుల ప్రయోజనాలను కాపాడే సమతౌల్యత సెక్షన్‌కు ఉందని.. ఇందులో కటాఫ్ డేట్‌గా నిర్ణయించిన 1971 మార్చి 25 అనేది సరైనదేనన్నారు.

# మూసీ సుందరీకరణ కాదు...

# పునరుజ్జీవం

## మూసీ మురికి నుంచి పేదలను కాపాడుతాం

## మూడు నెలలు కేటీఆర్, హరీష్, ఈటెల అక్కడ ఉంటారా

## వారికి సకల సౌకర్యాలు కలిగించి ఉంచుతాం

## పేదలను తరిమికొట్టేంత దుర్మార్గం చేయలేదు

## మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ బాధితులను హింసించింది మరిచారా

## మీడియా సమావేశంలో వివరణ ఇచ్చిన సిఎం రేవంత్







**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పార్టీలపై ఆయన ఆగ్రమం వ్యక్తం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు వెల్లడించారు. 'మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని ఈ ప్రాజెక్టు తలపెట్టామని అన్నారు. నగరం మధ్య గుండా నది వెళ్తున్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీ ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మల్లన్న సాగర్, వేమలఘాట్‌లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు. రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మ.. ఇలా ఎక్కడికైనా నేను వస్తా. నేడు మూసీ నది కాలుష్యానికి ప్రతీకగా మారింది. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి. మల్లన్నసాగర్‌లో మునిగిపోయిన 14 గ్రామాల్లో ఎలా వ్యవహరించారో తెలుసా? మేం ఉన్నపళంగా, నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదు. నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి, రూ.25వేలు ఇచ్చాం. చెరువుల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా కూల్చింది. మూసీ పరివాహకంలో ఎవరి ఇళ్లను హైడ్రా కూల్చలేదు. చినుకు పడితే చాలు హైదరాబాద్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్లపై పడిన వర్షపు నీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా.. అలాగే రోడ్లపై ఉండాలా?' అని సీఎం ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టుకు ఎందుకు చేపట్టారో వివరించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణ అంశంపై వివాదం మరింత చెలరేగుతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం మీడియా ముందుకు వచ్చారు. మూసీ వివాదంపై స్పష్టత ఇచ్చారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విద్యావంతుల నుంచి నిరక్ష్యరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పించాలన్నారు. గత ప్రధానులు పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేశారని.. గత ప్రధానులు సంస్కరణలు తెచ్చిన ప్రతిసారీ కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చిందని సీఎం గుర్తు చేశారు. 10 నెలలుగా అధికారులు నిద్రాహారాలు మాని మూసీపై పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారన్నారు. విప్లవాత్మక నిర్ణయాలను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని అన్నారు. విషవలయంలో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్టాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారు. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా సీఎం పేర్కొన్నారు. 'మూసీ సుందరీకరణ కోసం ప్రణాళికలు రూపొందించామని కేటీఆర్ అనలేదా? అడ్డుకుంటున్న నేతలు 3 నెలలు మూసీ ఒడ్డున జీవించాలి. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల 3 నెలలు మూసీ ఒడ్డున ఉండాలి. వాళ్లు 3 నెలలు అక్కడ ఉంటామంటే కావాల్సిన వసతులు కూడా కల్పిస్తాం. ఆ ముగ్గురూ మూడు నెలలు అక్కడ ఉంటే.. ఈ ప్రాజెక్టును ఆ పేస్తాం. మూసీ పరివాహకంలోనే ఉండి ప్రజల కోసం పోరాడాలి, వారి జీవితం బాగుందని నిరూపించాలి. మూసీ ప్రజల కోసం ఏం చేద్దామో అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలి. మూసీ పునరుజ్జీవం కోసం మీ వద్ద ఉన్న ప్రణాళిక చెప్పండి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపక్ష నేతల సందేహాలు ఏమిటో చెప్పాలి' అని సీఎం ప్రశ్నించారు. మీడియా సమావేశంలో సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌తో గ్రూప్ 1 అభ్యర్థుల భేటి..

## పరీక్షలు వాయిదాకు విన్నపం

## పిలిమ్స్ ప్రశ్నాపత్రమే తప్పుల తడక

## దీనికి తోడు రిజర్వేషన్ లలో కోత

## తమ సమస్యల గోడును వినిపించిన అభ్యర్థులు

## సానుకూలంగా స్పందించిన కెటిఆర్

## దీనిపై న్యాయ సలహా తీసుకుంటానని హామీ

## ఆందోళన చెందవద్దని భరోసా

**హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో గ్రూప్ –1 అభ్యర్థులు సమావేశమయ్యారు. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేసేలా సర్కార్‌పై ఒత్తిడి తేవాలని కేటీఆర్‌కు అభ్యర్థులు విన్నవించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల సమస్యలను కేటీఆర్ విన్నారు. అయితే గ్రూప్–1 మెయిన్స్‌ను రీ షెడ్యూల్ చేయాలని గత కొద్ది రోజుల నుంచి అభ్యర్థులు డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. కానీ కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోవడం లేదు. ఈ నెల 21 నుంచి గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది.ఇది ఇలా ఉంటే ఈనెల 21 నుంచి జరిగే గ్రూప్–1 మెయిన్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ గత రాత్రి వందలాది మంది అభ్యర్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలువు అభ్యర్థులు మాట్లాడుతూ జీవో 29, జీవో 55పై ఎటూ తేల్చకుండా, తప్పుడు ప్రశ్నల అంశాన్ని పరిష్కరించకుండా ఆగమేఘాల మీద గ్రూప్ –1 మెయిన్స్ పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు గ్రూప్–1 పరీక్ష ప్రిలిమ్స్‌లో అన్ని ప్రశ్నలూ తప్పులతడకలేని, 150 ప్రశ్నలకు 20 ప్రశ్నలు తప్పుగా వచ్చాయని గుర్తుచేశారు. ఈ కేసులన్నీ పరిష్కరించిన తర్వాతే మెయిన్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని కెటిఆర్ కు కూడా అభ్యర్థులు వివరించారు. దీనిపై కెటిఆర్ సానుకూలంగా స్పందిస్తూ, దీనిపై న్యాయ సలహా తీసుకుంటామని హామీ ఇచ్చారు.. అభ్యర్థులకు అన్నివిధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు కెటిఆర్.

# రాడార్ కేంద్రంపైనా రాజకీయమా

## దేశ రక్షణపై ఇంతటి దౌర్భాగ్యపు మాటలా

## కెటిఆర్ తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాడార్ స్టేషన్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చిందే బీఆర్ఎస్ అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. వాళ్లు దిగిపోయే నాటికి అన్ని పర్మిషన్లు తీసుకున్నారని తెలిపారు. దేశ భద్రతను కూడా రాజకీయాలకు ముడిపెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. దేశ భద్రతను వ్యతిరేకిస్తే వాడు కసబ్ కంటే హీనుడు అని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. లక్షల ఎకరాలు కాలుష్యం చేయాలని చూసిన వాళ్లు రాడార్ సెంటర్ గురించి మాట్లాడుతున్నారని రేవంత్ ఎద్దేవా చేశారు. దేశ ప్రయోజనాల కోసం పెట్టే ప్రాజెక్టును ఎలా అడ్డుకుంటామని ఆయన ప్రశ్నించారు. 12 లక్షల చెట్లు పోతున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. వందలు, వేలల్లోనే చెట్లు పోతున్నాయని సీఎం చెప్పారు. ఆ చెట్లకు ఐదింతలు మొక్కలు నాటుతారని తెలిపారు.వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్ కేంద్రానికి కేంద్ర మంత్రి రాజ్?నాథ్?సింగ్ శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. దేశంలోనే రెండో వీఎల్‌ఎఫ్ కమ్యూనికేషన్ స్టేషన్ ను నేవీ ఇక్కడ నెలకొల్పుతోంది. నౌకలు, జలాంతర్గాములతో సంభాషించేందుకు నావికా దళం వీఎల్‌ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్ మిషన్ స్టేషన్?ను ఉపయోగిస్తుంది. నేవీ రాడార్?కు సంబంధించి దేశంలోనే ఇది రెండో స్టేషన్. తమిళనాడులోని తిరునెల్వేలిలో ఉన్న ఐఎన్ఎస్ కట్టబొమ్మన్ రాడార్ స్టేషన్ మొదటిది. 1990 నుంచి అది నావికా దళానికి సేవలందిస్తోంది. రెండో రాడార్ స్టేషన్ ఏర్పాటుకు తెలంగాణ అనువైన ప్రాంతంగా విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ ఇప్పటికే గుర్తించింది. 2010 నుంచి నావికా దళం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది. పర్యావరణ అనుమతులు, క్లియరెన్స్ లు వచ్చినప్పటికీ.. గత ప్రభుత్వం భూముల కేటాయించలేదు. ఈ ఏడాది జనవరిలో కమోడోర్ కార్తీక్ శంకర్, సర్కిల్ డీఈవో రోహిత్ భూపతి, కెప్టెన్ సందీప్ దాస్ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. అనంతరం వికారాబాద్ డీఎఫ్ వో, నావల్ కమాండ్ ఏజెన్సీ అధికారులు అటవీ భూముల బదిలీ ఒప్పందంపై సంతకాలు చేశారు. దామగూడెం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న 1,174 హెక్టార్ల అటవీ భూమిని నేవీకి అప్పగించారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయి.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# కొత్త పరిశ్రమలు రావలసిందే ఉద్యోగాలు కావాల్సిందే .. కానీ!



రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కొత్త ప్రభుత్వం వచ్చింది కాబట్టి నిరుద్యోగుల్లో ఆశ పెరిగింది. కొత్తగా పరిశ్రమలు వస్తాయి. తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వంతో పోల్చినపుడు కొంత మెరుగు కావచ్చు.కానీ కూటమి ప్రభుత్వం ఇచ్చే నినాదాలు బెరుకు కలిగిస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పి.పి.పి) కాదు, ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం (పి.పి.పి.పి) అన్నారు. మూడు 'పి'లు పోయి నాలుగు 'పి' లు వచ్చాయి. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' (వ్యాపారం తేలికగా చేసుకోవటం) ఎపుడో వచ్చింది. దీనికి అదనంగా రాష్ట్రంలో ఇపుడు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వచ్చింది.అనుభవాలను మరిచిపోలేరు. కష్టాలు పడ్డ వారి కథలు కో కొల్లలు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం అన్నారు. ప్రభుత్వ (ప్రజల) ఖజానాలో కొంత ప్రైవేటుకు ఇచ్చి ప్రభుత్వ రంగ బ్యాంకుల చేత రుణాలు ఇప్పించిన తరువాత ప్రైవేట్ కంపెనీలు వేసే రోడ్లు, విమానాశ్రయాలు, చేసే విద్యుత్తు ఉత్పత్తి తదితర మౌలిక సౌకర్యాలు ఎవరికి అందుబాటులో ఉన్నాయి? ఎవరి మీద భారాలు పడుతున్నాయి?ఒక పక్కన దసరా, సంక్రాంతి పండుగల సందర్భాల్లో 4 లైన్లు, 6 లైన్ల హైవేల్లో టోలుగేట్ల దగ్గర బారులు తీరే కార్లు. మరోపక్క రైళ్లలో జనరల్ కంపార్ట్‌మెంట్లు, స్లీపర్‌కోచ్‌లు తగ్గిపోయి, బస్టాండ్లలో తగినన్ని బస్సులు లేక కిటకిటలాడిపోయే జనం. ప్రైవేట్ కంపెనీల చేతివాటంతో పెరిగిపోతున్న 'ట్రూ అప్' విద్యుత్తు భారాలు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం అసలు రూపం ఇదే.ఇపుడు కొత్తగా ప్రజల భాగస్వామ్యాన్ని కూడా చేర్చారు. ఇంతకు ముందు లేనిది ఇపుడు కొత్తగా వస్తోందా? మునుపటి కంటే ప్రజల భాగస్వామ్యం మరింత పెరిగిపోతుందా? కొత్తగా ప్రజలకు అనుకూల మార్పు వస్తోందా? ఎస్.ఇ.జెడ్ లలో వచ్చిన కంపెనీలకు భూములు ఇచ్చి రైతులు ఆ కంపెనీల్లో కూలీలుగా మారారు. పరిశ్రమల నిర్మాణ సమయంలో వచ్చే, పోయే లారీల్లో దింపుడు, ఎత్తుడు హమాలీలయ్యారు. కోల్‌కొతా–చెన్నరు రహదారి పక్కన తమిళనాడు సరిహద్దులో ఉన్న పేరు మోసిన ఎస్.ఇ.జెడ్.లో భూములు కోల్పోయిన రైతులు గతిలేక ఎస్.ఇ.జెడ్ భూముల్లోకి గొడ్లు రాకుండా చూసుకునే కూలీలుగా మారడానికి కూడా సిద్ధపడుతున్నారు.ఇపుడు కొత్తగా అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్.ఇ.జెడ్ లో ఉన్న ఒక కంపెనీలో భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు చెందిన 70 శాతం మంది కార్మికులుగా చేరారు. కానీ వారిని 12 సంవత్సరాల తర్వాత కూడా కంపెనీ కార్మికులుగా కూడా గుర్తించలేదు. నైపుణ్యాన్ని బట్టి వేతనాలు ఇవ్వలేదు. కంపెనీ చేసిన ఆర్థిక తప్పిదానికి ప్రస్తుతం మూతపడింది. భూములు ఇచ్చిన కార్మికుల రెక్కలు ముక్కలయ్యాయి. కొత్తగా వచ్చే నాలుగో 'పి' అంటే ప్రజల భాగస్వామ్యం ఏ విధంగా అదే ప్రజలకు ఇంత కంటే మెరుగ్గా ఒరగబెడుతుందో కూటమి ప్రభుత్వం చెప్పాలి. లేదంటే ఏ నినాదం వెనుక ఏ వర్గ ప్రయోజనం దాగి ఉందోనని ప్రజలు తెలుసుకోటానికి పెద్ద సమయం పట్టదు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (తేలికగా వ్యాపారం చేసుకోవటం) పేరుతో పెట్టుబడిదారులకు ఉన్న ఆటంకాలను తొలగించారు. ప్రభుత్వాలు ఏకపక్షంగా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయి. యూనియన్లు పెట్టుకోనివ్వటం లేదు. అలా ముందుకు వచ్చిన వారిని ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారు. ప్రైవేట్ పరిశ్రమల్లో గుర్తింపు ఎన్నికలు మూలపడ్డాయి. తనిఖీలను ఎత్తివేశారు. కార్మికుల భద్రతను గాలికొదిలేశారు.కనీస వేతన చట్టం ప్రకారం 5 సంవత్సరాలకు ఒకసారి కార్మికులు వేతనాలు పెంచాలి. 2005–06 సంవత్సరాల తర్వాత పరిశ్రమలతో సహా షెడ్యూల్డు ఎంప్లారుమెంట్లలో 50 లక్షల మంది కార్మికులకు వేతనాలు పెంచలేదు. ఆ 18 సంవత్సరాల క్రితపు వేతనాలను కూడా నైపుణ్యాలకు తగినట్లుగా ఇవ్వటం లేదు. అదానీ పోర్టులో కూడా ఇదే పరిస్థితి. కార్మికులను కదలకుండా చేయటానికి పోర్టుల్లో, ఎస్.ఇ.జెడ్ లలో పోలీసు స్టేషన్లు వచ్చాయి. యూనియన్లకు ప్రవేశం లేదు. విడివిడిగా ఉండే ప్రైవేట్ పరిశ్రమలన్నింటిలో కూడా ఇదే పరిస్థితి.లేబరు అధికారులు చేతులెత్తేశారు. తమ చేతులు కట్టివేయబడ్డాయని వాపోతున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పరిస్థితే ఇలా ఉంటే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ఇంకెలా ఉంటుందోనని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. తాము మరింతగా తొక్కివేయబడతామని భయ భ్రాంతులకు గురవుతున్నారు.ఏ ప్రభుత్వమైనా ఆ పథకం ఇస్తాం, ఈ పథకం ఇస్తామని మభ్యపెడుతున్నాయి తప్పిస్తే కార్మికులకు వేతనాలు పెంచుతాం, కార్మిక హక్కులను కాపాడతామని చెప్పటం లేదని కార్మికులు గుర్తించాలి.ఒకరు ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రతి ఫ్యాక్టరీలో యూనియన్లు పెట్టమని చెపుతారు. అధికారంలోకి వచ్చిన తర్వాత యూనియన్లు పెట్టి ఆందోళన చేస్తామంటే కుదరదంటారు. మరొకరు ప్రతిపక్షంలో ఉండగా వీధి వీధికి, గడప గడపకు తిరిగి అధికారంలోకి వచ్చాక కలుగులో ఉండిపోయి బయటకు రాలేదు.కార్మికుల సమస్యలను, కోర్కెలను తెలియజేయటానికి యూనియన్లు పెట్టటం తప్పనిసరి. 1926 ట్రేడ్‌యూనియన్ల చట్టం ప్రకారం రిజిస్ట్రార్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ల (లేబర్ కమిషనర్లు) ద్వారా కార్మిక సంఘాలను రిజిస్టర్ చేయటం ప్రభుత్వాల బాధ్యత. తద్వారా విడి విడి కార్మికుల గొంతును వినిపించే అవకాశం కల్పించాలి.రాజ్యాంగంలోని 19(1) (సి) అధికరణం ప్రకారం యూనియన్లు, అసోసియేషన్లను ఏర్పాటు చేసుకోవటం ప్రాథమిక హక్కు. పారిశ్రామిక వివాదాల చట్టం సమ్మె చేయటాన్ని కార్మికుల చట్టపరమైన హక్కుగా గుర్తించింది.

## కొమురం భీమ్, వాల్మీకిలకు సిఎం రేవంత్ నివాళి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. భీమ్ పోరాటాన్ని తలచుకున్నారు. కొమురం భీమ్ చిత్రపటానికి నివాలు అర్పించిన మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తదితరులు కూడా నివాళి అర్పించారు. అలాగే వాల్మీకి జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. వాల్మీకి చిత్రపటానికి నివాలు అర్పించిన వారిలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## మూసీపై నేడు బిఆర్ఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. మూసీపై శుక్రవారం సాయంత్రం 4.30గంటలకు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తానని తెలిపారు. మూసీపై భారాస ప్రభుత్వం చేపట్టిన పనులు, మూసీ పునరుజ్జీవనం కోసం చేసిన ప్రయత్నాలు, ప్రణాళికలు వివరిస్తామన్నారు. గురువారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలను సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. విపక్ష నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని స్పష్టం చేశారు.

## కొణిదెల యువసేన కార్యనిర్వహక కార్యదర్శిగా మోజెస్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :
గ్రేటర్ హైదరాబాద్ కొణిదెల యువసేన కార్యనిర్వహక కార్యదర్శిగా రాంనగర్ కు చెందిన రావులపాటి మోజెస్ ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కొణిదెల యువసేన, చిరంజీవి, పవన్ కళ్యాణ్ అభిమానులు మోజెస్ ను ఘనంగా సత్కరించి, అభినందించారు.



# మహిళా హక్కులకై పోరు

### ఐద్వా నల్లగొండ జిల్లా 13వ మహాసభలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ వెల్లడి

**నల్గొండ , అక్షిత ప్రతినిధి :**



దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదిరించి, మహిళల హక్కుల సాధనకై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి వెల్లడించారు. ఈరోజు స్థానిక యుటిఎఫ్ భవనంలో ఐద్వా నల్లగొండ జిల్లా 13వ మహాసభలుజరిగినవి. మహాసభలలో అధ్యక్ష వర్గంగా పోలేబోయిన వరలక్ష్మి జిట్టా సరోజ తుమ్మల పద్మ వ్యవహరించ్చారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి సంఘం జెండాను ఆవిష్కరించి మహాసభలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో మనవాద ప్రభుత్వం వచ్చినప్పటినుండి మహిళలపై అనేక రకాల అఘాయిత్యాలు జరుగుతున్నాయని అన్నారు మణిపూర్ సంఘటన మరువలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు మహిళలను గౌరవించని ఏ దేశం ముందుకు పోదని అన్నారు మహిళల హక్కుల రక్షణకై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు ధరలు పెరిగి ప్రజలు కొనలేని తినలేని స్థితికి వెళ్తున్నారని పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆమె అన్నారు. పేదలకు మహిళలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి నిధులు విడుదల చేయకుండా పనులు కల్పించకుండా తీవ్రమైన నష్టం ప్రజలకు చేస్తున్నారని అన్నారు ఉపాధి పనులు కల్పించినట్లయితే జీవన ప్రమాణాలలో మెరుగుదల ఏర్పడుతుందని తెలిపారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ఆరోగ్యంగా జీవించే పరిస్థితులు ఉన్నాయని కానీ ప్రభుత్వాలు వాటిని విస్మరించాయని ప్రపంచ దేశాలలో తలదించుకునే విధంగా భారతదేశం ఆకలి రాజ్యాంగ మిగులిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రతి మహిళకు 2500 ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి నేటికీ అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు పావలా వడ్డీ రుణాలు నేటికీ అందడం లేదని పొదుపు మహిళలను లక్షాధికారులను చేస్తామని లక్ష్యం ఏమైందని తెలిపారు కనీసం బతుకమ్మ పండుగకు చీరలు ఇవ్వలేని ప్రభుత్వం గా మిగిలిందని అన్నారు. పేదలకు రేషన్ కార్డులు పెన్షన్లు అమలు చేయాలని కోరారు. విద్యా వైద్యం అందని ద్రాక్షగా మిగిలిందని ప్రైవేటు ఆసుపత్రుల బారిన బడి అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 21 22 23 తేదీలలో ఖమ్మంలో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయవలసిందిగా ప్రజానీకానికి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభకు వేలాదిమందిగా పాల్గొనాలని కోరారు. ఈ మహాసభలలో ఐద్వారాసర నాయకురాలు ఆశాలత పాల్గొని మాట్లాడారు. చాకలి ఐలమ్మ మల్లు స్వరాజ్యం చిత్రపటాలకు పూలమాలంకరణ చేసి జోహార్లు అర్పించారు వారి ఆశయ సాధనకై పోరాడతామని ప్రతినిబూనారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని రోజురోజుకు మహిళలపై వృద్ధులపై చిన్నారులపై అగైత్యాలు పెరుగుతున్నాయని అన్నారు. అనంతరం గత మూడు సంవత్సరాలుగా సంఘం నిర్వహించిన కార్యక్రమాలు భవిష్యత్తులో సంఘం నిర్వహించవలసిన ఉద్యమాలను పోరాటాలను వివరించారు.

### సంఘం నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షురాలుగా పోలేబోయిన వరలక్ష్మి

జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాలడుగు ప్రభావతి ఏకగ్రీవంగా ఎన్నిక. జిల్లా ఆఫీస్ బేరర్స్ గా జిట్టా సరోజ, కొండ అనురాధ, చనబోయిన నాగమణి, తుమ్మల పద్మ, భూతం అరుణకుమారి, నిమ్మల పద్మ, కారంపూడి ధనలక్ష్మి, పాదూరి గోవర్ధన, మేకల వర్ణ, దామెర లక్ష్మి, ఎండి. సుల్తానా ఏకగ్రీవంగా ఎన్నికైనారని 33 మందితో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నామని అన్నారు. ఈ మహాసభలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ అధ్యక్షులు నరేష్ పాల్గొని మాట్లాడారు. ప్రజానాట్యమండలి కళాకారులు చంద్రమౌళి శంకర్ బృందం పాటలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో దైదా జానకమ్మా మండల కార్యదర్శులు ఉమా, మంజుల, పార్వతమ్మ, నాగమణి, ఇందిరా, కౌసల్య, అరుణ ,అంజమ్మ, సాబేర, శరత్, సంధ్యా, నాగమణి భార్గవి, బొల్లోజు భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలతో తిరుమలలో పర్యావరణ సమస్యలు

### ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ పై టిటిడి దృష్టి

**తిరుమల, అక్షిత న్యూస్:**

తిరుమలలో పర్యావరణ సమస్యలతో పాటు వాహనాల రాకపోకలు నానాటికీ పెరుగుతున్న దృష్ట్యా తిరుమల ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (టిఐటిఎంఎస్) తక్షణమే అవసరమని టీటీడీ అడిషనల్ ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి అన్నారు. గురువారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో సీవీఎస్‌వో శ్రీధర్, ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి ట్రాఫిక్ (÷సజౌతిఞ) నిర్వహణపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ నిర్వహణకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను తయారు చేయాలని పేర్కొన్నారు. టీటీడీ కాప్స్, తిరుమల పోలీస్, ఆర్టీఏ, టౌన్ ఎ÷–లానింగ్, ఏపీఎస్‌ఆర్టీసీ, ఇంజినీరింగ్, రెవెన్యూ, జీఎం ట్రాన్స్‌పోర్ట్ సభ్యులుగా ఉన్న కో–ఆర్డినేషన్ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలను అంచనా వేసి వారంలోగా సిఫార్సులు అందజేయాలని కోరారు. తిరుమలలో ట్రాఫిక్ రద్దీ పాయింట్లయిన గోకులం, ఏటీసీ, రాంభగీచా, తదితర ప్రాంతాలను గుర్తించాలని, దర్శనం వచ్చే భక్తుల కోసం నిర్దిష్ట మార్గాలు , పార్కింగ్ స్థలాలను కేటాయించాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీని నివారించడానికి అదనపు బలగాల కేటాయింపు, అన్ని భవిష్యత్ నిర్మాణాలలో, మల్టీ–లెవల్ పార్కింగ్ సౌకర్యాలు తప్పనిసరి చేయాలని అన్నారు. డిజిటల్‌తో ట్రాఫిక్, పార్కింగ్ అప్‌డేట్‌ల కోసం ప్రత్యేకమైన మొబైల్ యాప్‌ను తయారు చేయాలని వెల్లడించారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఓటు నమోదు చేసుకోవాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**

మిర్యాలగూడ మండలంలో ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరుగా నమోదు తక్కువగా ఉందని వెంటనే నమోదు చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ ఎన్.హరిబాబు కోరారు. గురువారం విలేఖరులతో గత ఎమ్మెల్సి ఎన్నికల్లో సుమారు 780 మంది ఉపాద్యాయులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారని ప్రస్తుతం ఇప్పటివరకు కేవలం 50 మంది మాత్రమే నమోదు చేసుకున్నారని ఆయన తెలిపారు. నవంబర్ 6 వరకు నమోదుకు గడువు ఉందని ఫాం –19 ద్వారా అన్ లైన్ లో గాని ఆఫ్ లైన్ లో గాని ఓటు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. నమోదులో నిర్లక్ష్యం వద్దని ఆయన అన్నారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ కల్పన, ఆర్ఐలు సత్యనారాయణ, టీ.రామకృష్ణలున్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేసిన - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండలంలోని నేరాళ్ళపల్లి గ్రామానికి చెందిన జేరిపోతుల లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 10.000/– రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. నేరెళ్ల పెల్లి గ్రామం ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా ఏ సమయం లో కానీ తలుపు తట్టితే చాలు నేనున్నానంటూ ముందుండి సహాయ సహకారాలు అందిస్తూ కార్యకర్తలకు అండదండగా ఏ ఆపద వచ్చినా సహాయం చేసే గొప్ప నాయకుడు మన గఫార్ అన్నా అని గ్రామ ప్రజలు సంతోష వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బచ్చనబోయిన రమేష్,మాద రమేష్, సత్తయ్య మాధగోని మారయ్య పొన్నవోని నాగరాజు గునేబోయిన యాదయ్య,మల్లయ్య ,రాములు ,బచ్చనబోయిన కొండల్ సత్తయ్య, వంగూరి సైదులు,ఉడుత పర్వతాలు,ఎడ్ల వెంకన్న ,శ్రీరాములు ,మేకల రాజు ,?పెద్దిరాజు ,కర్నాటి అంజి పల్లె క్షత్రయ్య,చందుపాషా,సైదు సేన్, హస్సేన్,బారి యాదయ్య చాపల వెంకన్న,ఎడ్ల చంద్రయ్య, పెద్దులు ఆక నర్సింహ,ఆక లింగయ్య,ఆక ప్రభు,నరసమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# కెప్టెన్‌కు కాదు చిచ్చరపిడుగుకే 23 కోట్లు.. సన్‌రైజర్స్ అట్టిపెట్టుకునేది వీళ్లనే..?

**అక్షిత ప్రతినిధి :**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ రన్నరప్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మెగా వేలం కోసం సిద్ధమవుతోంది. 'రైట్ టు మ్యాచ్'తో కలిపి ఆరుగురిని అట్టిపెట్టుకొనేందుకు బీసీసీఐ అవకాశం ఇవ్వడంతో ఎవరిని వదిలేయాలి? అనేదానిపై కసరత్తు మొదలెట్టింది. రిటైన్ చేసుకొనే ఆటగాళ్లపై హైదరాబాద్ యాజమాన్యం చాలా స్పష్టతతో ఉన్నట్టు సమాచారం. అంతేకాదు ఈసారి రికార్డు ధరకు ఎవరిని రిటైన్ చేసుకోవాలో కూడా ఫ్రాంచైజీ ఓ నిర్ణయానికి వచ్చిందట. అలాగని.. ఇంకెవరు జట్టును ఫైనల్ చేర్చిన కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అనుకుంటే మీరు పొరబడినట్టే. గత రెండు సీజన్లలో అదరగొట్టిన చిచ్చరపిడుగు హెన్రిచ్ క్లాసెన్ కు రూ. 23 కోట్లు చెల్లించేందుకు హైదరాబాద్ యాజమాన్యం సిద్ధపడుతోంది. పదిహేడో సీజన్‌లో అద్భుతంగా రాణించిన ఆటగాళ్లను హైదరాబాద్ ఫ్రాంచైజీ అట్టిపెట్టుకోనుంది. ముఖ్యంగా మినీ వేలంలో రికార్డు ధర పలికి జట్టు పగ్గాలు చేపట్టిన కమిన్స్, విధ్వంసక ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మలతో పాటు హెన్రిచ్ క్లాసెన్‌లను ఆరెంజ్ జట్టు రిటైన్ చేసుకోనుంది.



# ఆరెంజ్ ఆర్మీకి పేస్ దిగ్గజం గుడ్ బై.. కొత్త కోచ్ ఎవరంటే..?

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 18వ సీజన్‌కు ముందే మాజీ చాంపియన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ కు పెద్ద షాక్. బౌలింగ్ కోచ్‌గా సేవలందిస్తున్న పేస్ దిగ్గజం డేల్ స్టెయిన్ ఫ్రాంచైజీకి గుడ్ బై చెప్పేశాడు. తాను వచ్చే సీజన్‌కు అందుబాటులో ఉండనని ఈ దక్షిణాఫ్రికా లెజెండ్ ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యానికి స్పష్టం చేశాడు.'బౌలింగ్ కోచ్‌గా కొన్ని ఏండ్లు నన్ను కొనసాగించినందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ధన్యవాదాలు. అయితే.. దురదృష్టవశాత్తూ నేను ఐపీఎల్ 2025కి అందుబాటులో ఉండడం లేదు. కానీ, దక్షిణాఫ్రికా టీ20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా కొనసాగుతాను' అని స్టెయిన్ తన ఎక్స్ పోస్ట్‌లో వెల్లడించాడు. స్టెయిన్ స్థానంలో న్యూజిలాండ్‌కు చెందిన జేమ్స్ ఫ్రాంక్లిన్ కు ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు అప్పగించింది హైదరాబాద్ ఫ్రాంచైజీ.



# ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్‌కోచ్‌గా బదాని.. గంగూలీ స్థానంలో ఎవరంటే..?

**అక్షిత ప్రతినిధి :**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ముందు ఢిల్లీ క్యాపిటల్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఐపీఎల్ ట్రోఫీ కోసం నిరీక్షిస్తున్న ఢిల్లీ జట్టుకు కొత్త హెడ్‌కోచ్ వచ్చేశాడు. భారత మాజీ ఆటగాడు హేమంగ్ బదాని ని ఢిల్లీ ప్రధాన కోచ్‌గా నియమించింది. ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ స్థానంలో బదాని బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ విషయాన్ని గురువారం ఢిల్లీ ఫ్రాంచైజీ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఐపీఎల్‌లో టైటిల్ వేటలో తడబడుతున్న ఢిల్లీ 18వ సీజన్‌పై భారీ ఆశలు పెట్టుకుంది. అందులో భాగంగానే వేలంలో గెలుపు గుర్రాలను కొనే పనిలో ఉంది ఆ జట్టు యాజమాన్యం. అంతకంటే ముందే పాంటింగ్‌పై వేటుతో ఖాళీగా ఉన్న హెడ్‌కోచ్ పదవిని భర్తీ చేసింది. అనుభవజ్ఞుడైన హేమంగ్ బదానిని కోచ్‌గా తీసుకుంది.




# నెక్సస్ హైదరాబాద్ మాల్లో 'కాంటినెంటల్ కాఫీ'

## - వంద కిలోల కాఫీ గింజలతో ప్రవేశ ద్వారం
## - కాఫీ ప్రియులకు - సాదర స్వాగతం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నెక్సస్ సెలెక్ట్ ట్రస్టులో భాగమైన నెక్సస్ హైదరాబాద్, ప్లాటినమ్ అవుట్‌డోర్‌తో కలిసి కాంటినెంటల్ కాఫీ కోసం భాగస్వామ్యం అయ్యాయి. ఈ భాగస్వామ్యంతో కాంటినెంటల్ కాఫీకి ఫుడ్ కోర్టుపైన ప్రత్యేకంగా పేరు పెట్టుకునే హక్కును కల్పిస్తుంది. ఇది తొలిసారి చేపట్టిన వినూత్న ప్రయత్నం. ఈ భాగస్వామ్యంతో కాంటినెంటల్ కాఫీ మాల్ ను సందర్శించే సందర్శకుల రద్దీని సద్వినియోగం చేసుకొని కస్టమర్ బేస్‌ను పెంచుకోనుంది. తద్వారా ఈ బ్రాండ్ గుర్తింపును పెంచుకుంటుంది. దీనిని మాడిసన్ వరల్డ్ కు చెందిన ప్లాటినమ్ అవుట్‌డోర్ నిర్వహించింది. నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ నిశాంక్ జోషి మాట్లాడుతూ ఇది వినూత్న క్రాస్ ఫంక్షనల్ మార్కెటింగ్‌కు ఉదాహరణగా నిలుస్తుందన్నారు. ఇది నెక్సస్ బ్రాండ్స్‌కు విజయాన్ని అందించనుందన్నారు. సందర్శకులకు ఆకర్షణీయమైన, చిరస్మరణీయమైన అనుభవానికి సహాయపడుతుందని తెలిపారు. కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్‌తో ఈ భాగస్వామ్యం, అందరికీ ప్రీమియం షాపింగ్ అనుభవాన్ని అందించాలనే మా లక్ష్యానికి అనుగుణంగా ఉందన్నారు. కాఫీ ప్రియుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కాఫీ థీమ్ అనుభవ కేంద్రాన్ని ప్రారంభించే అవకాశాన్ని ఇస్తుందన్నారు. ఈ మాల్ సందర్శకులకు మరింత ఆహ్లాదాన్ని అందించేందుకు 100 కిలోల కాఫీ గింజలతో రూపొందించిన ప్రవేశ ద్వారం, కాఫీ సుగంధాన్ని విడుదల చేసే డిస్పెన్సర్లు సందర్శకులను కట్టిపడేయనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కాంటినెంటల్ కాఫీ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రాజా చక్రవర్తి మాట్లాడుతూ కాంటినెంటల్ కాఫీ.. కాఫీ ప్రియుల మనస్సు దోచేందుకు సిద్ధంగా ఉందన్నారు. వినూత్న అవకాశాల కోసం మాడిసన్ బృందంతో భాగస్వామ్యం అయ్యామన్నారు. నెక్సస్ హైదరాబాద్ మాల్లో ఫుడ్ కోర్ట్‌కు పేరు పెట్టే హక్కులను పొందడం గర్వంగా ఉందని తెలిపారు. దీంతో నగరంలోని అత్యంత ప్రజాదరణ పొందిన మాల్‌లో ఉనికిని చాటుకునేందుకు అవకాశం వచ్చిందన్నారు. ఈ మాల్ ఫుడ్ కోర్ట్ ప్రవేశద్వారం వద్ద వ్యూహాత్మకంగా ఉన్న ఈ స్టోర్ కస్టమర్లు కాఫీ ప్రపంచంలోకి వెళ్లేందుకు అవకాశం ఇస్తుందన్నారు. ఈ కాఫీ షాప్లో ఉన్న క్షణాలను సోషల్ మీడియాలో షేర్ చేయడానికి కాఫీ కప్పు ఆకారంలో ఉన్న ఒక ప్రత్యేకమైన ఫొటో బూత్ కూడా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్లాటినమ్ అవుట్‌డోర్, ఎంఆర్పీ సీఈవో దీపాంకర్ సన్యాల్ మాట్లాడుతూ ఈ వినూత్న ప్రచారంలో భాగమైనందుకు సంతోషిస్తున్నామన్నారు. షాపింగ్ లాండ్‌మార్క్‌గా నెక్సస్ హైదరాబాద్ ఉందన్నారు. కాఫీ అభిమానులను సాదరంగా ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.




www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

# చైనాయే బడా దోస్త్

### భారత్‌తో విదేశీ వాణిజ్యంలో టాప్

### ఈ ఏప్రిల్–సెప్టెంబర్‌లో 56.29 బిలియన్ డాలర్ల దిగుమతులు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత్‌కు అత్యధికంగా విదేశాల నుంచి దిగుమతి అవుతున్న వస్తూత్పత్తుల్లో చైనాయే ఎక్కువగా ఉంటున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024–25) ప్రథమార్ధం (ఏప్రిల్–సెప్టెంబర్)లో చైనా నుంచి భారత్‌కు జరిగిన దిగుమతుల విలువ ఏకంగా 56.29 బిలియన్ డాలర్లు. గత ఆర్థిక సంవత్సరం (2023–24) ఇదే వ్యవధితో పోల్చితే 11.5 శాతం అధికం. నాడు 50.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ మేరకు బుధవారం విడుదలైన కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. చైనా తర్వాతి స్థానంలో రష్యా ఉన్నది. కాగా, 2013–14 నుంచి 2017–18 వరకు భారత్‌కు వాణిజ్య భాగస్వామిగా చైనానే అగ్రస్థానంలో ఉన్నది. 2020–21లోనూ ఇంతే. అంతకుముందు యూఏఈ టాప్‌లో ఉండేది. అయితే 2021–22 నుంచి 2023–24 వరకు అమెరికా ఉన్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మాత్రం మళ్లీ డ్రాగన్ దూసుకుపోతున్నది.

## స్వల్పంగా పెరిగిన ఎగుమతులు

గత నెల సెప్టెంబర్‌లో భారతీయ ఎగుమతులు స్వల్పంగా పెరిగాయి. నిరుడుతో పోల్చితే 0.5 శాతం పెరిగి 34.58 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక దిగుమతులు 1.6 శాతం ఎగిసి 55.36 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో వాణిజ్య లోటు 20.78 బిలియన్ డాలర్లుగా ఉన్నది. గత ఏడాది సెప్టెంబర్‌లో 54.49 బిలియన్ డాలర్ల దిగుమతులు జరిగాయి. ఏప్రిల్–జూన్‌లో వాణిజ్య లోటు 137.44 బిలియన్ డాలర్లు.

# హైదరాబాద్‌లో టెలిటాస్క్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్

**హైదరాబాద్,**

బెల్జియంకు చెందిన హోమ్ ఆటోమేషన్ సంస్థ టెలిటాస్క్.. హైదరాబాద్‌లో తన ఉత్పత్తులను ప్రదర్శించడానికి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాపర్టీతోపాటు ఆఫీస్ భవనాలు, హై–రేజ్ అపార్ట్‌మెంట్లకు అవసరమైన లైటింగ్, మోటొరైజ్డ్ కర్టెన్లు, పవర్ సాకెట్స్, ఆడియో, సెక్యూరిటీ, యాక్సెస్ కంట్రోల్‌కు చెందిన అన్ని రకాల ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినట్లు కంపెనీ సీఈవో కళ్యాణరామన్ తెలిపారు. వచ్చే ఏడాదిలోగా తన వ్యాపారాన్ని 25 నగరాలకు విస్తరించనున్నట్లు ప్రకటించారు.

# క్యూ2లో బజాజ్ ఆటో ప్రాఫిట్ డౌన్

**న్యూఢిల్లీ,**

ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ బజాజ్ ఆటో నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ కన్సాలిడేటెడ్ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 31 శాతం తగ్గి రూ. 1,385 కోట్లకు పరిమితమైంది. క్రితం ఏడాది ఇది రూ. 2,020 కోట్లుగా ఉన్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ. 13,247 కోట్లకు ఎగబాకినట్లు వెల్లడించింది.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. హనుమంతు జడంగే





**భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి:**

గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ జడేంగే ఆకస్మిక తనిఖీ చేశారు, వారు ప్రాథమిక ఆరోగ్యము కేంద్రం మొత్తమును పర్యవేక్షించి, అన్ని రకాల రికార్డులను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేశారు, మందుల నిల్వను సరి చూశారు, ఎక్స్పైరీ డేట్లను కూడా తనిఖీ చేసి ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలను పెంచాలని సూచించారు మరియు జాతీయ కార్యక్రమాలను క్రమం తప్పకుండా ప్రజలకు అందించే ఏర్పాటు చేయాలని సూచించారు, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు,ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, ఆస్పత్రి నిర్వహణ రికార్డులపై సంతృప్తి వ్యక్తం చేసారు.

## వైభవంగా శ్రీలక్ష్మి రామకోటి గీత జ్ఞాన 100 వ యజ్ఞం

### - నాంపల్లి ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో

### - అన్నప్రాథంసాదం చేస్తున్న అనంతరెడ్డి దంపతులు



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి అనంతరెడ్డి ఆధ్వర్యంలో గురువారం శ్రీ లక్ష్మి రామకోటి గీత జ్ఞాన100 వ యజ్ఞం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్దిరెడ్డి అనంతరెడ్డి అనిత దంపతులు అన్న ప్రసాదం నిర్వహించారు. యజ్ఞంలో పాల్గొన్న గురూజీలు దయానంద స్వామి సతీమణి రాధనంద తోపాటు పలు గురూజీలకు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గీత యజ్ఞం కమిటీ సభ్యులు సంగేపు పరంధాములు, కామరపోయిన



ఈశ్వరయ్య, పరంధాములు, కామిశెట్టి శ్రీకాంత్,కైలాసమ్మ,ఏరెడ్ల నర్సిరెడ్డి, మనోహరమ్మా,అంబల్ల చెన్నయ్య, భక్తులు మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి,సింగరపు గిరి, పూల శ్రీను,తిరుమణి శేఖర్, పూల చక్రి,పూల శ్రీను,ఛత్రపతి, బిక్షమయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 25-26తేదీల్లో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర 4వ మహాసభలు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

అక్టోబర్ 25-26తేదీల్లో హైదరాబాద్ నగరంలో జరిగే వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయాలని ఎన్.పి.అర్.డి జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ తెలిపారు. మహాసభలను ప్రారంభించెందుకు ముఖ్య అతిథిగా మహిళా శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి డి సీతక్క, టివిసిసి రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య హాజరు అవుతున్నారని తెలిపారు. ఈమహాసభల్లో వికలాంగులకు బస్సు సౌకర్యం కల్పించాలని వికలాంగులకు ఉపాధి అవకాశాలలో బ్యాంకు ద్వారా ఎలాంటి చర్తులు లేకుండా 10. లక్షల రూపాయలు రుణం ఇప్పివ్వాలని వికలాంగులకు అన్ని రకాల పరికరాలు కల్పించాలని నిరుద్యోగ సమస్య, రిజర్వేషన్స్ అమలు, పెన్షన్ పెంపు, స్వయం ఉపాధి, చట్టాల అమలు,ప్రభుత్వ పథకాలు వంటి అంశాలపై చర్చిస్తామని తెలిపారు.మహాసభల్లో రాష్ట్రంలో వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ ప్రారంభ సభకు యాదాద్రి భువన జిల్లా వ్యాప్తంగా మండల గ్రామాల్లో నుండి వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల గౌరవ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేశం మండల అధ్యక్షులు బలుగూరి ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి గిరికల లింగస్వామి ఉపాధ్యక్షులు నూతి నరసింహ పరశురాం పూన్న శ్రీధర్ పుట్టల ఉదయ్ ఏటెల్లి నిస్సి తేజ కే వెంకటేశం చంద్రమౌళి మోటి బీరప్ప ఇరమళ్ళ ముత్తయ్య హాజరయ్యారు.

## రాయగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్త భజన మండలి

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

యాదాద్రి భువనగిరి రాయగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి పౌర్ణమి పురస్కరించుకొని రాయగిరి పట్టణంలో గిరి ప్రదర్శన గురువారం శ్రీరామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవింద నామాలతో భక్తులు కొండ చుట్టూ ప్రదక్షిణ చేపట్టి వెంకటేశ్వర స్వామికి అభిషేకం నైవేద్యం సమర్పణ ప్రత్యేక పూజలు చేపట్టి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ



కార్యక్రమంలో శ్రీరామ భక్త భజన మండలి సభ్యులు గడ్డమీద చంద్రయ్య గౌడ్ సామల శ్రీరాములు పెద్దగాని శ్రీనివాస్ భువనగిరి ఆంజనేయులు బిక్షపతి సత్యనారాయణ శ్రీనివాస్ వెంకటేశం శశిధర్ మహిళలు భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగు తాగు నీరు సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి..

### ప్రాజెక్టుల పూర్తి కోసం అధిక నిధులను కేటాయించాలి..

### మత విద్వేషలను రెచ్చగొడుతున్న బిజెపి ప్రభుత్వం...

### కార్మికుల పొట్టలు కొట్టి ..కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వం..

### కాంగ్రెస్ ఎన్నికల హామీలు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలి..

### సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



**మునుగోడు,అక్షిత ప్రతినిధి:**

మునుగోడు నియోజకవర్గంలో సాగు తాగునీరు లేక అల్లాడుతున్న రైతులకు , ప్రజలకు పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేంతవరకు సిపిఎం ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కాల్వలపల్లి గ్రామంలో ఎర్ర గోపాల్ నగరంలో నిర్వహించిన ఎనిమిదవ సిపిఎం పార్టీ మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు, దేవరకొండ ప్రాంతంలోని ప్రజలు అత్యధికంగా వ్యవసాయంపై ఆధారపడి జీవించే వారికి అవసరమైన సాగు ,తాగు నీరు లేకపోవడంతో వర్షం పై ఆధారపడి పంటలు సాగుచేసిన రైతులకు సరైన సాగు రాక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు . వచ్చినప్పుడు కొద్దిగా మనకు కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా పాలించాల్సిన బిజెపి మత విదేశాలను రెచ్చగొడుతూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నదని మండిపడ్డారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాల్సిన ప్రభుత్వాలు పెత్తందారులకు కొమ్ము కాస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్పొరేట్ వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని ఆగదుర వ్యక్తం చేశారు . పేద ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేసి కార్పొరేట్ శక్తులకు కట్ట పెట్టడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు . ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు అధిక నిధులను కేటాయించాలని కోరారు. మునుగోడు దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు డిండి ఎత్తిపోతల పథకం ,చర్లగూడెం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు . అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం మాట్లాడుతూ మునుగోడు మండలంలోని వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు , సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రోడ్డు మార్గం ఉన్న ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు . గ్రామాలలో సిసి రోడ్లు మురికి కాలువ నిర్మాణం సక్రమంగా లేక ప్రజలు అనారోగ్య పాడిన పడుతున్నారని అన్నారు . గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం మురికి కాల్వలను నిర్మాణం చేపట్టేందుకు గ్రామాలలో అధికారులపై అనేక ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ మండల మహాసభల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై పోరాటాల నిర్వహించేందుకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు . యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి యుక్త వయసులో జేలు జీవితాలను అనుభవిస్తున్నారని అన్నారు. చెడు వ్యసనాల అలవాటు పడకుండా ప్రజలకు అవసరమైన పోరాటాల వైపు ఉండి పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ మహాసభ సాగర్ల మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్ ,మండ ల కమిటీ సభ్యులు వరికుప్పల ముత్యాలు వేముల లింగస్వామి , యాట యాదయ్య , వడ్లమూడి హనుమయ్య , శివర్ల వీరమల్లు , పగడాల కాంతయ్య , కొంక రాజయ్య , ఎట్టయ్య , దొండ వెంకన్న , కట్ట లింగస్వామి , వంటెపాక అయోధ్య , పి పరమేష్ , పగిళ్ల సైదులు , పి మధు తదితరులు ఉన్నారు.

## ఈ రోడ్డుకు మరమ్మతులు చేయండి..కమిషనర్‌కు చైర్మన్ వినతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం డాక్టర్స్ కాలనీ రోడ్డు గుంతలమయమైంది పట్టించుకొండని కమిషనర్ ను కోరుతూ సోషల్ మీడియాలో చైర్మన్ తిరునగరు భార్గవ్ వీడియో వైరల్ చేశారు. రాఘవ థియేటర్ నుండి డాక్టర్స్ కాలనీ రోడ్డు



సుమారు 500 మీటర్ల మేర గుంతలుండటంతో ద్విచక్ర వాహనాలు రోగులను తీసుకునే వాళ్ళు గుంతల్లో పడి పోయారని ఆయన తెలిపారు. నిత్యం ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చే వేలాది మంది ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ వైరల్ చేయడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. చైర్మన్ ఏమిటి కమిషనర్ ను గౌరవనీయులైన అని సంబోధించడమేమిటని ముక్కు మీద వేలేసుకుంటున్నారు.

# సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

### కేంద్రానికి సిఫార్సు చేసిన సిజెఐ డివై చంద్రచూడ్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నవంబర్ 10తో ముగియనుంది. దాంతో తన తరువాత సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ఆయన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. సుప్రీంకోర్టులో చంద్రచూడ్ తర్వాత సీనియర్ జడ్జిగా ఖన్నా ఉన్నారు. జస్టిస్ చంద్రచూడ్ సిఫార్సులను కేంద్రం ఆమోదిస్తే 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా నియమితులు కానున్నారు. నియమితులైతే 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవిలో ఉంటారు. 2019లో ఢిల్లీ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఖన్నా పదోన్నతి పొందారు. నిబంధనల ప్రకారం జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రతిపాదనను కేంద్ర న్యాయశాఖ పరిశీలించి ప్రధానమంత్రికి పంపిస్తుంది. ప్రధాని మోదీ ఆమోదం తరువాత రాష్ట్రపతి వద్దకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోదముద్రతో తదుపరి ప్రధాన న్యాయమూర్తి ఎంపిక ఖరారవుతుంది. 2022 నవంబర్ 9వ తేదీన ఛీఫ్ జస్టిస్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ డీవై చంద్రచూడ్ ఎక్కువకాలం ఈ పదవిలో ఉన్నారు. సంప్రదాయం ప్రకారం సీజేఐ తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా బార్ కౌన్సిల్ ఆఫ్ ఢిల్లీలో న్యాయవాదిగా 1983లో పేరు నమోదు చేసుకున్నారు. తీస్ హజారీ కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. ఆ తరువాత ఢిల్లీ హైకోర్టులో న్యాయవాదిగా కొనసాగారు. 2004లో ఇన్‌కంటాక్స్ శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. ఢిల్లీ హైకోర్టులో ఎమికస్ క్యూరీగా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలు అందించారు. ఆ తరువాత 2005లో ఢిల్లీ హైకోర్టు అడిషనల్ జడ్జిగా, 2006లో శాశ్వత న్యాయమూర్తిగా నియామితులయ్యారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ఢిల్లీ జ్యుడీషియల్ అకాడమీ చైర్మన్‌గా, ఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఏ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించకుండానే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఎలక్టోరల్ బాండ్స్, ఆర్టికల్ 370 తొలగింపు, సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్ సంబంధిత కేసుల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా పాత్ర కీలకమైంది. కాగా నవంబరు 11న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ మరుసటిరోజు అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సీజేఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ చంద్రచూడ్ 2022 నవంబరు 9 న జస్టిస్ యూయూ లలిత్ స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల కాలంలో రెండేళ్ల పాటు సీజేగా ఉన్నది చంద్రచూడ్ మాత్రమే. అంతేకాదు, జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ విశ్వనాథ్ చంద్రచూడ్ సుప్రీంకోర్టు 16 ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. అత్యధికాలం సీజేఐగా పనిచేసింది కూడా ఆయనే. ఏకంగా 7 సంవత్సరాల 139 రోజుల పాటు పదవీలో కొనసాగారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
C I N E M A




# హిందీలో హిట్.. మిగతా చోట్ల లైట్

టాలీవుడ్ నుంచి కల్కి తర్వాత అత్యధిక అంచనాలతో విడుదలైన పాన్ ఇండియా సినిమా.. దేవర. సెప్టెంబరు 27న ఈ చిత్రం ప్రేక్షకులను పలకరించింది. టాక్ కొంచెం అటు ఇటుగా ఉన్నా.. ఈ చిత్రం ఓపెనింగ్ వీకెండ్లో భారీ వసూళ్లే సాధించింది. ఆ తర్వాత కొంచెం డల్ అయినట్లు కనిపించినా.. దసరా సెలవులను ఉపయోగించుకుని నిలకగా కలెక్షన్లు రాబట్టింది. ఇంకా కూడా ఈ సినిమా రన్ కొనసాగుతోంది. కాకపోతే ప్రస్తుతం వసూళ్లు నామమాత్రంగా ఉన్నాయి. ఐతే పేరుకు పాన్ ఇండియా సినిమా కానీ దేవర మేజర్ వసూళ్లను తెలుగు వెర్షన్ నుంచే రాబట్టింది. 80 శాతం పైగా వసూళ్లు తెలుగు నుంచి వచ్చాయి. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు యుఎస్‌లో, కర్ణాటకలో తెలుగు వెర్షన్ అదరగొట్టింది. కానీ సౌత్‌లో మిగతా చోట్ల దేవర పెద్దగా ప్రభావం చూపలేదు. తమిళ జనాలు దేవరను అంతగా పట్టించుకోలేదు. అక్కడ వసూళ్లు నామమాత్రం. మలయాళంలోనూ పరిస్థితి అంతంతమాత్రమే. దేవర తెలుగులో కాకుండా ప్రభావం చూపింది హిందీలో మాత్రమే. అక్కడ ఈ సినిమా హిట్ రేంజిని అందుకుంది. పెద్దగా బజ్ లేకుండా రిలీజైన దేవర హిందీ వెర్షన్‌కు మాస్ నుంచి మంచి రెస్పాన్సే వచ్చింది. తొలి వీకెండ్లో రూ.25 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది దేవర. ఆ ఊపు చూస్తే వంద కోట్ల మార్కును కూడా అందుకుంటుందా అనే చర్చ నడిచింది. కానీ దేవర ప్రస్తుతానికి హిందీలో రూ.65 కోట్లే కలెక్ట్ చేయగలిగింది. కానీ ఇది కూడా చిన్న నంబరేమీ కాదు. విడుదలకు ముందు దేవరకు నార్త్ ఇండియాలో బజ్ కనిపించలేదు. అడ్వాన్స్ బుకింగ్స్ నామమాత్రంగా కనిపించాయి. కానీ తొలి రోజు నుంచి సినిమా బాక్సాఫీస్ దగ్గర బలంగానే నిలబడింది. యావరేజ్ కంటెంట్ ఉన్న సినిమాతో ఈ వసూళ్లు సాధించడం విశేషమే. తెలుగులో దేవర చాలా చోట్ల బయ్యర్లకు లాభాలు అందించింది. కొన్ని ఏరియాల్లో జస్ట్ బ్రేక్ ఈవెన్ అయింది. ఓవరాల్‌గా దేవరకు సంతృప్తికర ఫలితం వచ్చినట్లే.





# హీరోగా ఎంట్రీకి రెడీ అవుతున్న స్టార్ డైరెక్టర్ కొడుకు!

తెలుగు సినీ పరిశ్రమ అనే కాదు దాదాపు అన్ని సినీ పరిశ్రమలలో వారసులు ఎంట్రీ ఇవ్వడం అనేది సర్వసాధారణం. హీరోల వారసులతోపాటు హీరోయిన్ల వారసులు అలాగే దర్శకులు, నిర్మాతల వారసులు కూడా నటులుగా ఇతర టెక్నీషియన్లుగా ఎంట్రీ ఇచ్చి తమ సత్తా చాటుకునే ప్రయత్నం చేసి సక్సెస్ అయిన వాళ్ళు ఉన్నారు. ఇంకా తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేసే వాళ్ళు కూడా ఉన్నారు. ఇప్పుడు మరో దర్శకుడు కుమారుడు హీరోగా మారేందుకు రంగం సిద్ధమైంది. ఆ దర్శకుడు మరెవరో కాదు ఎన్నో యూత్ ఫుల్ సినిమాలు డైరెక్ట్ చేసి ప్రస్తుతానికి సరైన హిట్టు కోసం ఎదురు చూస్తున్న దర్శకుడు తేజ. దర్శకుడు తేజ తన కొడుకు అమితోవ్ తేజను హీరోగా పరిచయం చేయడానికి రెడీ అవుతున్నారు. ప్రస్తుతానికి ఈ సినిమాకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. నవంబర్ లేదా డిసెంబర్ నుండి షూట్ కి వెళ్లొచ్చు అనేది ఇండస్ట్రీ వర్గాల సమాచారం. దర్శకుడు తేజ గతంలో ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేశారు. చివరిగా నేనే రాజు నేనే మంత్రి అనే సినిమాతో హిట్ అందుకున్న ఆయన దగ్గుబాటి సురేష్ బాబు కుమారుడు దగ్గుబాటి అభిరామ్ హీరోగా అహింస అనే సినిమా చేశాడు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద మాత్రమే కాదు విమర్శకుల దగ్గర కూడా దారుణమైన విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే తేజ కుమారుడి సినిమాకి తేజనే దర్శకత్వం వహించబోతున్నారు అని తెలుస్తోంది. అయితే నిర్మాత ఎవరు? అనే విషయం మీద ప్రస్తుతానికి క్లారిటీ లేదు. తేజ స్వయంగా సినిమా నిర్మిస్తారా? లేక బయట నిర్మాత ఎవరైనా సినిమా అని నిర్మిస్తారా? అనే విషయం మీద క్లారిటీ రావాల్సి ఉంది.







# రజినీ మీదా నెగెటివ్ ట్రెండా?

సూపర్ స్టార్ రజనీకాంత్‌ను ఆయన అభిమానులు ఎంతగా అభిమానిస్తారో, ఆరాధిస్తారో తెలిసిందే. ఐతే ఎంత ఎదిగినా ఒదిగి ఉండడమే కాక..వివాదాలకు దూరంగా ఉంటూ.. సున్నితంగా మాట్లాడే రజినీని ఇతర హీరోల అభిమానులు కూడా ఎంతో గౌరవిస్తుంటారు. ఆయన్ని నో నెగెటివిటీ స్టార్‌గా చెప్పొచ్చు. కానీ సోషల్ మీడియా పుణ్యమా అని అలాంటి హీరో మీద కూడా అదే పనిగా నెగెటివ్ ట్రెండ్ చేసే పరిస్థితులు వచ్చేశాయి. సూపర్ స్టార్ తాజాగా వేట్టయన్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. జై భీమ్ లాంటి గొప్ప సినిమా తీసిన టీజీ జ్ఞానవేల్ రూపొందించిన చిత్రమిది. జై భీమ్ తరహాలోనే మరోసారి సామాజిక అంశాలతో కథను అల్లుకున్నాడు జ్ఞానవేల్. రజినీ కూడా తన ఇమేజ్‌ను పక్కన పెట్టి విభిన్నమైన ప్రయత్నం చేశాడు. ఐతే సినిమాకు యావరేజ్ టాక్ వచ్చింది. కానీ ఇది తీసి పడేయదగ్గ మూవీ అయితే కాదు. ఐతే సినిమా నచ్చకపోతే బాలేదు అని చెప్పాలి కానీ.. అదే పనిగా సోషల్ మీడియాలో దాన్ని ట్రోల్ చేయడం, నెగెటివ్ ట్రెండ్ చేయడమే విడ్డూరం. వేట్టయన్ సినిమా చూసి తాము మానసిక ప్రశాంతత కోల్పోయామని.. టికెట్ డబ్బులు వెనక్కి ఇవ్వాలని ఒక రోజంతా నెగెటివ్ ట్రెండ్ చేశారు.

# మెగా రివ్యూ జరుపుకుంటున్న విశ్వంభర

ఇటీవలే విడుదలైన విశ్వంభర టీజర్ కొచ్చిన మిశ్రమ స్పందన ఊహించినట్టే చిరంజీవి దాకా వెళ్ళిపోయింది. విఎఫ్ఎక్స్ క్వాలిటీ మీద అధిక శాతం నెగటివ్ రెస్పాన్స్ రావడంతో సోషల్ మీడియా ట్రోలింగ్ గట్టిగానే జరిగింది. యాంటీ ఫ్యాన్స్ పనిగా కొందరు అభిమానులు సమర్థించుకున్నప్పటికీ 5జి కాలంలో గ్రాఫిక్స్ నాణ్యతను చిన్న పిల్లాడు సైతం సులభంగా జడ్జ్ చేయగలుగుతున్నాడు. ఆది పురుష్ బాలేదనే సంగతి పక్కనపెడితే ఆన్ లైన్ పోస్ట్ మార్టం వల్లే ఎక్కువ డ్యామేజ్ జరుపుకుంది. ఇప్పుడు విశ్వంభరకు సైతం అలా జరిగే సూచనలు ఉండటంతో మెగా టీమ్ వెంటనే అలెర్టయిపోయింది. అంతర్గత సమాచారం మేరకు పొరపాటు ఎక్కడ జరిగిందో తెలుసుకునే పనిని చిరంజీవే స్వయంగా పర్యవేక్షిస్తున్నారట.



# ప్రియదర్శితో సమంత మూవీ..

స్టార్ బ్యూటీ సమంత గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. మయోసైటిస్ కారణంగా కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉంటున్న ఆమె ప్రస్తుతం మళ్లీ రీఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతుంది. ప్రస్తుతం సెలెక్టివ్ గా సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లు చేసుకుంటూ వెళ్తోంది. తాజాగా ఆమె నటిస్తున్న "సిటాడెల్: హనీ బన్నీ" వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది. ఇదిలా ఉండగా, ఆమె సెలెక్టివ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతుంది. ఆమె చివరి చిత్రం విజయ్ దేవరకొండతో తీసిన ఖుషి సినిమా. ఇది బాక్సాఫీసు వద్ద యావరేజ్ గా నిలిచింది.

# పంటలు నష్టపోకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలి... ఏవో గుమ్మడి వీరభద్రం



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

అధిక వర్షాల దృష్ట్యా రైతులు తమ పంటలను రక్షించుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం అన్నారు. గురువారం రోజు ఆయన పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందువల్ల వరిలో సుడిదోమ వ్యాపించే అవకాశాలు ఉన్నందువల్ల రైతులు పొలాలను ఆరబెట్టి సరైన క్రిమి సంహారకాలను పిచికారి చేయాలని, వరి పంట పూత దశలో ఉన్నప్పుడు శిలీంధ్ర నాశకాలను ఉపయోగించరాదని ఆయన తెలిపారు. పత్తి పంటలో నీరు నిల్వ ఉండకుండా కాలువలు తీయాలని అధిక వర్షాల వల్ల ఎండు తెగులు ఆశించే అవకాశం ఉన్నందువల్ల దాని నివారణకు మందులు పిచికారి చేయాలని అన్నారు. కొన్ని ప్రాంతాలలో వరి పంట చేతికి వచ్చినందువల్ల వరిలో పచ్చ గింజలు లేకుండా పూర్తిగా వరి అయిన తర్వాతనే వరి కోయాలని వరి కోత యంత్రాన్ని 18 నుండి 20 ఆర్ పి యం లో ఉంచి వరికోయించాలని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు సరి అయిన ప్రమాణాలలో తాలు తేమా లేకుండా చూడాలని అన్నారు. పత్తిని అమ్మకారనికి లూజుగా గాని పాత చీరలలో కానీ కట్టి తీసుకెళ్లాలని ప్లాస్టిక్ సంచులలో తీసుకెళ్లినట్లయితే ప్లాస్టిక్ సంచులకు సంబంధించిన చిన్న చిన్న ముక్కలు పత్తిలో కలిసి పత్తి నాణ్యత తగ్గిపోతుందని ఆయన రైతులకు సూచించారు.

# క్రీడలకు అత్యంత ప్రాధాన్యత







## కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

తమ ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గ్రామీణ క్రీడాకారులలో క్రీడల పట్ల అవగాహన కల్పించి, క్రీడలను పెంపొందించేందుకు ఉద్దేశించి చేపట్టిన సీఎం కప్పు క్రీడలలో భాగంగా నిర్వహిస్తున్న టార్చ్ ర్యాలీ గురువారం నల్గొండ జిల్లా కేంద్రానికి చేరుకోగా, మంత్రి క్లాక్ టవర్ వద్ద టార్చ్ ర్యాలీ జ్యోతిని అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక సామర్థ్యంతో పాటు, మానసిక సామర్థ్యం పెరుగుతుందని, ప్రత్యేకించి విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. క్రీడలలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందు ఉంచేందుకు ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నదని, ఇందులో భాగంగా వివిధ రకాల క్రీడలలో పథకాలు పొందిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలతో పాటు, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం క్రీడా కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సి .నారాయణ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని టార్చ్ ర్యాలీని అందుకున్నారు. జిల్లా ఇన్చార్జి క్రీడల అభివృద్ధి అధికారి విష్ణు గౌడ్ తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# మీ అన్న మృతదేహాన్ని నువ్వే అంత్యక్రియలు చేసుకో

## కొండయ్య కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళన

## మా నాన్నను చంపిన కాకునూరి శీను ని తక్షణమే అరెస్టు చేయాలి





**మాడ్గులపల్లి అక్షిత ప్రతినిధి :**

మాడ్గులపల్లి మండలం నారాయణపురంలో దుండగుల చేతిలో హత్యకు గురైన కాకునూరి కొండయ్య మృతదేహన్ని తమ్ముడు కాకునూరి శ్రీను చంపించడానే అనుమానంతో మృతుదేహన్ని కుటుంబసభ్యులు ,స్దానికులు కలిసి ధర్నా నిర్వహించారు .గురువారం కొండయ్య అంత్యక్రియాలు సందర్భంగా గ్రామానికి వచ్చిన బందువులు శ్రీను ఇంటి ముందు శవాన్ని ఉంచి ధర్నా చేపట్టారు.శ్రీను ,కొండయ్యల మధ్య భూతగదాలుండటం వలనమనసులో పెట్టుకొని దొంగ సాటుగా గుండాలకు సూఫారి ఇచ్చి హత్య చేయించడని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. నీ అన్న ను చంపింది నువ్వే నీ అన్న అంత్యక్రియాలు నువ్వే చేసుకొ అని ఇంటి లోపల మృతదేహంతో నిరసన తో పాటు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు సర్ధి చెప్పడంతో బందువులు ఆందోళన ను విరమించారు.

# ఎమ్మెల్యే చొరవతో బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం

## కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు, నాయకులు

**చేర్యాల అక్టోబర్ 17 అక్షిత ప్రతినిధి:**



మండల పరిధిలోని కడవెరుగు రహదారిపై బ్రిడ్జి లేనందున, సుమారు 50 సంవత్సరాల సుదీర్ఘ ఇబ్బందులకి స్వస్తి పలుకుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషితో బుధవారం రోజున కడవేరుగు బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి పనులు ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా గురువారం చేర్యాల మండల మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ మాట్లాడుతూ చేర్యాల నుండి యాదగిరిగుట్ట మరియు కొమురవెల్లి పుణ్యక్షేత్రాలకు వెళ్లే అనేక మంది ప్రయాణికులు ఈ రోడ్డు వెంబడి ప్రయాణం చేస్తుంటారని, కడవేరుగులో లెవల్ వద్ద నీటి ప్రవాహం ఎక్కువ ఉండటం చేత ప్రయాణికులకు రాకపోకల ఇబ్బందులను గుర్తించిన నాటి ప్రభుత్వం, జిల్లా మంత్రి హరీష్ రావు బ్రిడ్జి నిర్మాణానికి 2 కోట్ల 72 లక్షల వ్యయంతో 06-04-2023 నాడు బ్రిడ్జి నిర్మాణముకి సాంక్షన్ చెయ్యడం జరిగింది. దానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ 10-06-2023 నాటికి పూర్తయిన తర్వాత, వచ్చిన అసెంబ్లీ ఎన్నికల కోడ్ కారణంగా పనులు ఆలస్యం అయిందని తెలిపారు. ఆ తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం లో సాంక్షన్ అయిన పనులను అన్నిటిని నిలిపివేస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో పనులు ఇప్పటివరకు ఆలస్యమైంది. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేకత కృషి తో ఇంజనీరింగ్ విభాగంతో మరియు జిల్లా కలెక్టర్ జిల్లాలో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో కూడా మినిస్టర్ దృష్టికి తేవడంతో, అప్రమత్తమైన అధికారులు బుధవారం రోజు బ్రిడ్జి పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేసినందులకు ఆయా గ్రామాల ప్రజలు మరియు బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వివిధ గ్రామాల ప్రజలు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కడవెరుగు మరియు పెదరాజపేట పోతిరెడ్డిపల్లి నాగపురి శభాష్ గూడెం గ్రామాల ప్రజలతో తాజా మాజీ సర్పంచు పాల్గొన్నారు.

# కమలాపూర్‌లో దొంగల ముఠా అరెస్ట్

**కమలాపూర్ అక్టోబర్ 17,(అక్షిత )**



కమలాపూర్ మండల కేంద్రంలోని గురువారం రోజున సిఐ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ఈ సంవత్సరం జూలై 23వ తారీఖున రాత్రి సమయంలో కమలాపూర్ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలో ఇంట్లో నుండి ఒక వృద్ద మహిళ బయటికి వచ్చే క్రమంలో మాటేటి రమేష్ అను అతడు వృద్ధురాలు నివసిస్తున్న ఇంటి పక్కన గల కంగన్ హాల్ గద్దె పైనుండి లోపలికి దూకి వృద్ధరాలి( మహిళ )మెడలో నుండి సుమారు 3 తులాల బంగారు పుస్తెలతాడును దొంగిలించడం జరిగింది. అట్టి సమయంలో మొగిలిచర్ల ప్రశాంత్ బయట ఉండి ఎవరొస్తున్నారు అన్నది గమనించుకుంటూ అతనికి సహకరించాడు. ఆ తర్వాత అట్టి బంగారం ను అమ్మి లబ్ధి పొందాలని విషయంలో సహకరించిన పల్లెపు లక్ష్మీనారాయణ, వెనిశెట్టి పున్నం చందర్, రమేష్ ,ప్రశాంత్ లను ఈరోజు ఉదయం 10 గంటల సమయములో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో గూడూర్ క్రాస్ రోడ్డు వద్ద పట్టుకొని విచారించగా వారి వద్ద నుండి 29 గ్రాముల కరిగించిన బంగారపు ముద్ద , 20వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకొని పై నలుగురిని రిమాండ్ కు తరలించారు, మండల ప్రజలు దొంగతనాల పట్ల ఉప్రమత్తంగా ఉండాలని సిఐ హరికృష్ణ పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సిఐ హరికృష్ణ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు........

# నకిలీ క్రిమి సంహారక మందుల జోరు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**




పంటలపై ఆశించే దోమల, కీటకాల నివారణకు ఉపయోగించే ప్రముఖ సీజెంటా కంపెనీకి చెందిన పురుగుల మందును నకిలీవి విక్రయిస్తున్న మోసంపై ఆ కంపెనీకి చెందిన ప్రతినిధులు బుధవారం మిర్యాలగూడలో వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మిర్యాలగూడ పట్టణంలోని ఓ ఫర్టిలైజర్ షాపులో కొనుగోలు చేసిన పురుగుల మందు నకిలీగా గుర్తించిన కంపెనీ ప్రతినిధులు.. వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయగా గురువారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్ పర్యవేక్షణలో మిర్యాలగూడ ఎడిఏ బి. దేవ్ సింగ్, ఎంఎఓ డి. సైదానాయక్ లు మిర్యాలగూడ, వీర్లపాలెం గ్రామాల్లో తనిఖీలు చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో కొనుగోలు చేసిన సీజెంటా కంపెనీకి చెందిన నకిలీ పురుగుల మందులు ఎక్కడి నుంచి వచ్చాయని అధికారులు ఆరా తీయగా దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామం నుంచి తాము తీసుకొచ్చినట్లు చెప్పడంతో అధికారులు విచారణ జరిపారు. వీర్లపాలెం గ్రామంలోని రైతు ఆగ్రోస్ సేవా కేంద్రంలో తనిఖీలు చేశారు. అలాగే ఒరిజినల్, నకిలీ క్రిమి సంహారక మందులను పరిశీలించారు. మిర్యాలగూడ పట్టణంలోని నాలుగు షాపులతోపాటు వీర్లపాలెం గ్రామంలోని షాపులోను ఈ నకిలీ పురుగుల మందుల విక్రయాలు జరిగినట్లు గుర్తించారు. అయితే ఆ నకిలీ మందులు గుంటూరు జిల్లా దాచేపల్లి నుంచి వీర్లపాలెం వస్తుండగా అక్కడి నుంచి మిర్యాలగూడలోని పలు దుకాణాలకు చేరుతున్నట్లు సమాచారం. తనిఖీలు చేసిన జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్ఒరిజినల్, నకిలీ పురుగుల మందులను పరిశీలించి దుకాణాన్ని సీజ్ చేశారు. అలాగే శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపిస్తున్నట్లు తెలిపారు. నకిలీ పురుగుల మందుల దందాపై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని కోరుతూ దామరచర్ల పోలీస్ స్టేషన్ లో స్థానిక వ్యవసాయ అధికారులతో ఫిర్యాదు చేయిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో నకిలీ పురుగుల మందులు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పర్యవేక్షణ వైఫల్యం వల్లనే నకిలీ పురుగుల మందుల విక్రయాలు........

దాచేపల్లి వయా వీర్లపాలెం టూ మిర్యాలగూడ. కంపెనీ ప్రతినిధుల ఫిర్యాదుతో కదలిక వచ్చింది తనిఖీలు చేసిన జిల్లా అధికారులు. వ్యవసాయ ఆధారిత కృష్ణనది తీర ప్రాంతంలో నకిలీ పురుగుల మందుల దందా రైతులను వెంటాడుతుంది. సంబంధిత శాఖల అధికారుల నిర్లక్ష్యముతో నకిలీ మందులు రైతులకు అంటగడుతున్నారు. ఎరువుల, పురుగుల మందుల విక్రయాల షాపుల యాజమాన్యాలు సిండికేట్ గా ఏర్పడి వ్యాపారాలు సాగిస్తున్నారు. సంబంధితశాఖ అధికారులను మచ్చిక చేసుకొని నకిలీ దందాలకు తెగబడుతున్నట్టు తెలుస్తుంది. ప్రముఖ కంపెనీలకు చెందిన పురుగుల మందులను నకిలీవి మార్కెట్ లో విక్రయాలు జరుగుతున్న అధికారులు నిద్రావస్థలో ఉన్నారు. క్రిమి సంహారక మందుల కంపెనీల ప్రతినిధులే నకిలీ మందులను గుర్తించి అధికారులకు ఫిర్యాదులు చేస్తే కానీ తనిఖీలు చేసే పరిస్థితి లేదని రైతులు ఆరోపిస్తున్నారు. కంపెనీ ప్రతినిధులు ఫిర్యాదులు చేయకపోతే నకిలీ దందా వెలుగు చూసే అవకాశం ఉండదు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన - మాజీ సర్పంచ్ నేతల కొండల్ యాదవ్

## - రైతు సంఘం మండల కన్వీనర్ నేతల రాజు యాదవ్

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండలంలోని తుంగపాడు గ్రామానికి చెందిన బైరమోని లక్ష్మయ్య అనారోగ్యంతో నిన్న సాయంత్రం 4 గంటలకు మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ నేతల కొండల్ యాదవ్ దండిగా అలివేలు నరసింహ యాదవ్, వారి కుటుంబాన్ని పరామర్శించి 10.000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా రైతు సంఘం మండల కన్వీనర్ నేతల రాజు యాదవ్ మృతుడు బైరమోని లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించి రుపాయాలశించి 5000 రుపాయాల ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ కొమ్ము వెంకటయ్య, నేతల సత్యనారాయణ, అగ్గిరాజు, మల్లేష్, మస్తాన్, దాసరి లింగయ్య, కడారి మల్లేష్,దండిగ కృష్ణయ్య, మాజీ చైర్మన్ పుల్కరం యాదయ్య, పాపయ్య, చరణ్,నేతళ్ళ లింగయ్య,శంకర్ ,కసిరెడ్డి రఘు,నరేష్,నీల వెంకటయ్య తదితరులు ఉన్నారు.





# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

**కమలాపూర్ అక్టోబర్ 17 (అక్షిత ప్రతినిధి )**

కమలాపూర్ మండల పరధిలో గురువారం రోజున వంగపల్లి గ్రామంలో,ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు, నిర్వహించి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ, వాల్మీకి గొప్ప మహర్షి అని రామాయణాన్ని రచించిన మహా ముని వాల్మీకి అని అన్నారు. మహర్షి వాల్మీకి ఆచరించిన ఆదర్శాలను ప్రజలు అందరూ పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో. వంగపల్లి గ్రామశాఖ బోయ సంఘం గౌరవ అధ్యక్షుడు,పెనుకుల సారయ్య,అధ్యక్షుడు, పెనుకుల చందర్, ఉపాధ్యక్షుడు, నరేందర్,మరియు సాంబయ్య, కొండల్, ఓదెలు,రాజేందర్, రమేష్, రవీందర్, కుల పెద్దమనుషులు, వంగపెల్లి గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు......



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

**వాల్మీకి చిత్రపటానికి నివాళులు**



వార్త 8లో



www.aakshitha.com
People's voice
# అక్షిత
AKSHITHA NATIONAL DAILY
తెలుగు జాతీయ దినపత్రిక
15th Anniversary

## తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 18 అక్టోబర్ 2024 పేజీలు : 8

# భూసేకరణను పూర్తి చేయాలి



**కలెక్టర్ నారాయణ రెడ్డి**

వార్త 2లో



## భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు నిధులు మంజూరు చేయాలి.. మొద్దు లచ్చి రెడ్డి

వార్త 8లో



## పారామెడిక్స్ ఆర్ ఎంపి, పిఎంపి జిల్లా నూతన అధ్యక్షుడుగా షేక్ తాజుద్దీన్

వార్త 8లో

## జడ్పీ సీఈఓగా మాధురి షా...

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ని మర్యాద పూర్వకంగా కలిసిన జడ్పీ సీఈఓ మాధురి షా...**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జడ్పీ సీఈఓ గా మాధురి షా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ని కలెక్టరెట్ లో జడ్పీ సీఈఓ మర్యాద పూర్వకంగా కలిశారు. గుజరాత్ సెక్రటేరియేట్ సర్వీస్ 2018 బ్యాచ్ కి చెందిన మాధురి షా.... తెలంగాణ రాష్ట్రానికి డిప్యుటీషన్ పైన రావడం జరిగింది గురువారం నుండి జనగామ జిల్లా జడ్పీ సీఈఓగా విధులు నిర్వహించనున్నారు.



# కీడొచ్చిందని ఊరంతా ఖాళీ



వార్త 8లో

మనిషి అద్భుతాలు సృష్టిస్తున్న ఇంకా ప్రజల్లో అజ్ఞానపు చీకట్లు మాత్రం తొలగడం లేదు... శాస్త్ర సాంకేతిక రంగాలు కొత్త పుంతలు తొక్కుతున్న.. నేటికీ మూఢనమ్మకాలు గ్రామాలను వీడటం లేదు. అందుకు తార్కాణమే నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో ఇటీవల గ్రామంలో వరస మరణాలు సంభవించాయని గట్టిగా నమ్మారు.



## ఆలయ అభివృద్ధి కోసం యాభై వేల విరాళాన్ని అందించిన జిల్లా గణేష్ నేత..

వార్త 8లో

# భూసేకరణను పూర్తి చేయాలి



## కలెక్టర్ నారాయణ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఇంజనీరింగ్ ,రెవెన్యూ అధికారులను ఆదేశించారు .ఆయా ప్రాజెక్టుల కింద భూసేకరణ పై గురువారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు.ప్రాజక్ట్ ల కింద భూ సేకరణకు గుర్తించిన భూమి, ముందుగా అత్యవసరంగా అవసరమయ్యే భూమి జాబితా తయారు చేసుకుని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ఇందుకుగాను రెవెన్యూ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రభుత్వ భూములు, పట్టా భూములు, ఫారెస్ట్ భూముల విషయంలో ఆర్డీవో ,తహసిల్దార్ ,డీఎస్ఓ లు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే పరిష్కరించాలని అన్నారు. భూసేకరణ బడ్జెట్ కు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ తెలిపారు.అన్ని ఎత్తిపోతల పథకాల కింద భూసేకరణ పివి స్థాయిలో ఉన్న వాటన్నిటికీ వారం రోజుల్లో అవార్డు పాస్ చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. పట్టా భూములు,జనరల్ అవార్డులకు సంబంధించి రైతుల సమ్మతితో అవార్డులు పాస్ చేయాలని సూచించారు.ఇక పై ప్రతివారం క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. నెల్లికల్, నక్కలగండి తదితర ఎత్తిపోతల పథకాల కింద ఫారెస్ట్ భూములకు సంబంధించి ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ముందుకు వెళతామని డిఎఫ్ఓ రాజశేఖర్ తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డీఎఫ్ఓ రాజశేఖర్, ఆర్డీవోలు శ్రీరాములు, సుబ్రమణ్యం, శ్రీదేవి, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఖమ్మంలో మంత్రి తుమ్మల చొరవతో మసీదులకు ఆర్థిక సహాయం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఇటీవల రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం నగరం కు చెందిన మొత్తం 63 మసీదుల అభివృద్ధి నిమిత్తం లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించిన నేపథ్యంలో చెక్కుల పంపిణీ సందర్భంగా గైర్ హాజరైన మసీదుల బాధ్యులకు గురువారం ఉర్దూగర్ షాది ఖానాలో ఇచ్చారు. కాగా మరో 8 మసీదులకు కూడా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చోటే బాబా ఖమ్మం ఉర్దూ ఘర్ షాది ఖానా డైరెక్టర్ సలీం ల ప్రాతినిధ్యంతో లక్ష రూపాయలు చొప్పున నిధులు మంజూరయ్యాయి. వాటికి సంబంధించిన చెక్కులను మూడు లేదా నాలుగు రోజులలో పంపిణీ చేయనున్నారు. మంజూరుకు సంబంధించిన చెక్కులను సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చోటే బాబా ఖమ్మం షాదిఖానా డైరెక్టర్ సలీం మసీద్ జైన్ ఇమామ్ హాఫీజ్ జవ్వాద్ అహ్మద్ 38వ డివిజన్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్ లు పంపిణీ చేశారు.గాంధీచౌక్ ఈద్గా అభివృద్ధి నిమిత్తం 15 లక్షలు రఘునాథపాలెం మండలంలోని బూడిదంపాడు గ్రామంలో గల ఖబరిస్తాన్ చుట్టూ ప్రహరీ గోడలకు నిమిత్తం పాతిక లక్షలను మంజూరు చేయాలని చోటేబాబా మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు విజ్ఞప్తి చేయగా ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చోటేబాబా ఖమ్మం షాది ఖానా డైరెక్టర్ సలీంలకు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ మసీదులకు చెందిన కమిటీకి సంబంధించిన బాధ్యులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ మండల అధ్యక్షున్ని పరామర్శించిన మాజీ మంత్రి దయాకర్ రావు



**ొరాయపర్తి అక్షిత ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ హన్మకొండలోని రోహిణి హాస్పిటల్లో చికిత్స తీసుకుంటుండగా గురువారం రోజు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆసుపత్రిలో నరసింహ నాయకులు పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

# స్టడీ సర్టిఫికెట్లు మిస్...

**- పోలీస్ స్టేషన్ లో పిర్యాదు**

**- దొరికిన వారు అందజేస్తే తగిన పారితోషికం ఇవ్వబడును.**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మండలంలోని నీర్నెంల గ్రామానికి చెందిన శానగొండ ప్రవీణ్ కుమార్ తండ్రి బిక్షం అనే వ్యక్తి బుధవారం నాడు నల్గొండ నుండి భువనగిరి కి వెళ్లి బస్సులో ప్రయాణిస్తూ రామన్నపేటలో దిగినారు.ఆ బస్సులో ఎక్కువ మంది ప్రయాణికులు ఉండి రద్దీ వలన తన యొక్క బట్టలు మరియు ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్లు ఉన్న బ్యాగు మిస్ అయింది. వెంటనే ఆ బస్సును భువనగిరికి వెళ్లి వెతికిన అందులో ఉన్న బ్యాగు మిస్ కావడంతో ఎంత వెతికిన దొరకకపోవడంతో గురువారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కష్టపడి చదువుకుని సాధించిన సర్టిఫికెట్ లు పోవడంతో భవిష్యత్ లో ఏదైనా ఉద్యోగాలకి దరఖాస్తు చేయాలన్న, ఏమి చేయాలన్న ఆధారం ఈ సరిఫికెట్ లు కాబట్టి ఈ సర్టిఫికెట్ల సంబంధించిన బ్యాగు ఎవరికైనా దొరికినచో తనకి సమాచారం అందించిన తగిన పారితోషికం అందజేస్తానని తెలిపారు.

# వాల్మికి మహర్షికి నివాళులు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ కార్యాలయాల్లో మహర్షి వాల్మీకి జయంతిని గురువారం నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్. హరిబాబు, డిప్యూటీ తహశీల్దార్ కల్పన, ఆర్ఐలు సత్యనారాయణ, టీ.రామకృష్ణ, జెఏ నాయక్, వెంకట్ రెడ్డిలు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ, ఎంపీఓ ఎం. రమేష్, ఉపాధి హామీ పథకం ఎపిఓ కళావతి, జెఏ పోశయ్య, కంప్యూటర్ ఆపరేటర్ ఫిరోజ్, క్రాంతిలు వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



# ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి.

పిడిఎస్ షాప్‌లను తనిఖీ చేయాలి...

సివిల్ రైట్స్ డే ని తప్పనిసరిగా నిర్వహించాలి...

ఇసుక అక్రమ రవాణా పైన తహసీల్దార్ లు దృష్టి పెట్టాలి...

పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావాలి...

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రెవెన్యూ కి సంబందించిన వివిధ అంశాల పైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్ని మండలాల తహసీల్దార్ లతో గురువారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో రివ్యూ చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ...ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా....నిర్దేశిత సమయం లో జారిచేయాలన్నారు.పిడిఎస్ షాప్ లను ఎప్పటికప్పుడు తహసీల్దార్ లు తనిఖీ లు చేయాలన్నారు ప్రతీ నెల మొదటి వారంలోగ తనిఖీ లు పూర్తవాలన్నారు.ప్రతీ రేషన్ షాప్ లో సూచిక బోర్డు ఉండేలా చూడాలన్నారు.ప్రతీ నెల చివరి వారం లో సివిల్ రైట్స్ డే ని తప్పనిసరిగా నిర్వహించాలన్నారు.ఇసుక అక్రమ రవాణా పైన తహసీల్దార్ లు ప్రత్యేక దృష్టి పెట్టాలని... స్థానిక పోలీస్ అధికారులతో ఎప్పటికప్పుడు ఇసుక అక్రమ రవాణా కాకుండా పర్యవేక్షించాలన్నారు.తహసీల్దార్ల అనుమతి ఉంటేనే ఇసుక రవాణా జరగాలన్నారు.గ్రామ సభ లు పెట్టి ప్రజలకు చైతన్యం కలిగించాలని... ఇసుక అక్రమ రవాణా అవుతుందని ప్రజలకి తెలిస్తే వెంటనే సమాచారం అందించేందుకు వీలుగా వారికి ఫోన్ నెంబర్ ఇవ్వాలన్నారు.అన్ని మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభం అయ్యేలా చూడాలన్నారు.ప్రత్యేకంగా ఈసారి సన్నరకం ధాన్యానికి కూడా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినందున...అందులో అన్ని రకాల యంత్రాలు, పరికరాలు ఉన్నాయా, లెవా అని మానీటరింగ్ చేయాలన్నారురైతులకి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు.ఈ సమావేశం లో జనగాం ఆర్డివో కొమురయ్య, కలెక్టరెట్ ఏవో, అన్ని మండలాల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# కోరట్లగూడెంలో గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కొరట్లగూడెం గ్రామానికి చెందిన మార్తి నాగేశ్వరరావుకి ఖమ్మం ఆరోగ్య హాస్పిటల్ లో అనారోగ్యంతో బాధపడుతు చికిత్స చేయించుకున్న ఆ నిరుపేద కుటుంబానికి అండగా ఉండడానికి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో సంబంధించిన బాధిత కుటుంబానికి 60 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకుల ద్వారా అ బాధిత కుటుంబానికి అందచేశారు.ఈ కార్యక్రమంలో కొరట్లగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి సుబ్బారావు కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చల నాగరాజు మర్తి వెంకట్రామయ్య వెలిశాల నాగేశ్వరరావు బచ్చల కూరి సత్యం బచ్చలకూరి ప్రసాద్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు బచ్చలకూర వినోద్ సుంకర భూ చక్రవర్తి షేక్ సైదా షేక్ మహబూబ్ పాషాషేక్ లాల్ పాషా బచ్చలకూరి నాగేశ్వరరావు గడిపల్లి నవీన్ మార్తి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ విద్యుత్ శాఖ నూతన ఏడిఈ గా శ్యామ్ ప్రసాద్

## – సన్మానం చేసిన ఎస్సీ ఎస్టీ చౌటుప్పల్ డివిజన్ నాయకులు

యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో

చౌటుప్పల్ విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో నూతన ఏడిఈ గా శ్యామ్ ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా వచ్చిన శ్యామ్ ప్రసాద్ ని ఎస్సీ ఎస్టీ చౌటుప్పల్ డివిజన్ కమిటీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఏడి శ్రీకాంత్, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు చింతపెల్లి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ముత్యాల బిక్షపతి,యునియన్ జిల్లా నాయకులు లక్ష్మీ నరసింహ, సోమయ్య,డివిజన్ వర్కింగ్ ప్రిసిడెంట్ బోదుల జంగయ్య, కార్యదర్శి కె నర్సింహా, కోశాధికారి మచ్చ లింగం, మహిళ ప్రతినిధి కట్ట కృష్ణవేణి, చౌటుప్పల్ సబ్ డివిజన్ నాయకులు చుక్క భాస్కర్, చౌటుప్పల్ సెక్షన్ నాయకులు బొమ్మ కిరణ్, పోచంపల్లి సెక్షన్ నాయకులు లీడర్ బాబు, నర్సింహా, శ్రీను, బిక్షం, యాదగిరి, ముత్యాల మహేష్, శ్రవణ్, రామానుజం తదితరులు పాల్గొన్నారు



# హనుమ నాయక్ కు ఎస్ఐ పదోన్నతి



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఐడి పార్టీ ఏఎస్ఐ గా పని చేస్తున్న హనుమ నాయక్ కు ఎస్. ఐ పదోన్నతి లభించింది. ఈ మేరకు ఆయన జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి పదోన్నతి ఉత్తర్వులు పొందారు. అనంతరం ఆయనకు పోలీస్ స్టేషన్ ను కేటాయించను న్నట్లు తెలిపారు. హనుమ నాయక్ ఎస్ఐగా పదోన్నతి రావడం పట్ల, పోలీస్ శాఖ తో పాటు పలు ఉద్యోగ సంఘాల నాయకులు బంధు వులు మిత్రులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ నుండి నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ సేవా టాక్సీ మరియు డ్రైవర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ధోనికెలా ప్రవీణ్ గౌడ్,యూనియన్ నాయకులు 32 వ డివిజన్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో చేరికగురువారం వరంగల్ తూర్పు లో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి తిరిగి బిఆర్ఎస్ పార్టీ లో తెలంగాణ సేవా టాక్సీ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ వరంగల్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ ధోనీకాల ప్రవీణ్ గౌడ్ మరియు వారి యూనియన్ నాయకులు అదే విధంగా 32వ డివిజన్ కు చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీ కండువా నరేందర్ సమక్షంలో కప్పుకున్నారు. ఈ విధంగా నరేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని కాపాడుకునే బాధ్యత నాది అదే విధంగా కార్యకర్తకు ఎలాంటి కష్టం వచ్చినా ప్రతి కష్టములలో తోడు ఉంటానని రానున్న రోజులో మరింత మంది పార్టీ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని నరేందర్ పేర్కొన్నారు. ఈ విధంగా పార్టీ లో చేరిన వారు కోట వీరభద్రయ్య, కర్ర యుగంధర్, నూకల రమేష్, ఐలోని స్వామి, నితిన్, పులిపాటి అరుణ్, జుబేర్, ఆదిత్య,గడ్డం సాగర్,కోట కిరణ్, బాలరాజు, కొంగ సిద్దార్థ, నవాజ్ హైమత్, శ్రీకాంత్,వంశీ, సమీర్, సారంగపాణి, రంజిత్, పవన్, యుగేందర్, మురళి, శివ, రమేష్, అశోక్, బాలు,రవి, శ్రీనివాస్,ప్రశాంత్,వసీం, కార్తీక్, చరణ్,శ్రీనివాస్,గణేష్ వీరికి నరేందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో 32 వ డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, 40 వ డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్, మాజీ కూడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, పరదేశీ రాజేష్, దస్తగిరి, వేణు తదితరులు పాల్గొన్నారు.



# రేపటి నుండి పత్తి కొనుగోళ్లు ప్రారంభం..

## పత్తి సగటు నాణ్యతా ప్రమాణాలు తప్పకుండ కలిగి ఉండాలి...

## కొనుగోలు చెల్లింపులకి ఆధార్ అనుసంధానం...

## రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సేవలకై అందుబాటులో 8897281111 వాట్సాప్ నెంబర్...





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పత్తి కొనుగోలు సంబంధించి గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... జనగామ జిల్లా వ్యాప్తంగా 1,25,925 ఎకరాల్లో పత్తి సాగు చేయగా, 1,00,740.55 టన్నుల దిగుబడి అంచనా వేయడం జరిగిందని.... ఇందుకు తగ్గట్టు గా సజావుగా కొనుగోలు జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు.పత్తి కొనుగోలు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 10 జిన్నింగ్ మిల్లుల్లో తేదీ 18.10.2024 నుండి, సి.సి.ఐ. ద్వారా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం గా కొనుగోలు ప్రారంభమవుతుందన్నారు.రైతులందరూ 8 శాతానికి పత్తి తేమ ఉండేలాగా చూసుకొని.. తీసుకువచ్చి మద్దతు ధర రూ. 7,521/- పొందాలని తెలియజేశారు. 8 శాతం నుండి తేమ శాతం పెరిగిన ప్రతి ఒక్క శాతానికి ఒక శాతం చొప్పున ధర తగ్గుతుందని...రైతులు ఈ విషయాన్ని గమనించి సరైన తేమ శాతంతో పత్తిని తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలని కోరారు.ఈసారి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన వాట్సాప్ చాట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. 88972 81111 నెంబర్ ను మొబైల్లో సేవ్ చేసుకొని %ప్త్రఱ% అని టైప్ చేయడం ద్వారా కాటన్ అమ్మకం, అర్హత, తక్పట్టి వివరాలు, చెల్లింపు స్థితి, సీసీఐ సెంటర్లో వేచి ఉండే సమయం వంటి వివరాల్లో తెలుసుకోవచ్చున్నారు.సీసీఐకి పత్తి అమ్ముకోవాలంటే ఆధార్ ప్రామాణికత అనేది తప్పనిసరి అని...ఆధార్ ప్రామాణికత ఉండే విధంగా ముందుగానే సరిచూసుకొని రావాలన్నారు.పత్తి కొనుగోలు చెల్లింపులను ఆధార్తో అనుసంధానం అయిన బ్యాంకు ఖాతాలో మాత్రమే జమ చేయడం జరుగుతుందని...రైతులు తమ ఆధార్కు అనుసంధానమైనటువంటి బ్యాంకు ఖాతా యాక్టివ్గా ఉండేలా చూసుకోవలన్నారు . తూనికలు,కొలతలు శాఖ అధికారులను... జిల్లాలో గల అన్ని జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసి సరిగా ఉండేలా చూడమని కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జిన్నింగ్ మిల్లుల యాజమాన్యం సరైన జాగ్రత్తలు తీసుకునేలా అగ్నిమాపక శాఖ అధికారి విజిట్ చేసి సూచనలు చేయాలన్నారు.జిన్నింగ్ మిల్లులలో రైతులకు కనీస మౌలిక వసతులైన తాగునీరు, నీడ వంటి సదుపాయాలను కచ్చితంగా కల్పించాలని ఆదేశించారు.జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు జరిపేటప్పుడు టోకెన్ సిస్టం అమలు చేసి క్రమబద్ధీకరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ వేణు మాధవ్, జిల్లా రవాణా శాఖ అధికారి ఎమ్మే. ఖలీల్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీరాములు, సీసీఐ అధికారులు నర్సి రెడ్డి, తిరుపతి రెడ్డి, ఏఎంసి సెక్రటరీ లు, జిన్నింగ్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం,రాష్ట్ర ప్రజా సమస్యల పరిష్కారం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ శ్రీమతి.దీపదాస్ మున్షీ ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ల అధ్యక్షతన గురువారం రోజు గాంధీ భవన్ నందు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జీహెచ్ఎంసి నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్ ,గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని,రానున్న రోజుల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురేస్తామని తెలిపారు,ప్రజా వినతులు ఆలకించడం,వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం ప్రజా ప్రతినిధిగా నా బాధ్యత అని,ప్రజలకు అందుబాటులో ఉంటూ ముందుకు సాగుతున్నామని, మౌళికవసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# కళాశాల విద్యార్థి కమిటీలు ఏర్పాటు చేయాలి

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

చేర్యాల అక్టోబర్ 17 అక్షిత ప్రతినిధి: భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపుమేరకు, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచన మేరకు,గురువారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో



బిఆర్ఎస్వీ ప్రతినిధుల సమావేశ కార్యక్రమానికి బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకాల పర్వతాలు యాదవ్, బిఆర్ఎస్వీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్, తాండ్ర సాగర్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ హాజరై మాట్లాడుతూ అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కళాశాల విద్యార్థి కమిటీలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. తొందరలోనే నియోజకవర్గ స్థాయిలో విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సమావేశం కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు, నియోజకవర్గ బాధ్యులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీలతో ప్రభుత్వ ఏర్పాటు చేసి విద్యా రంగాన్ని నిర్వీర్యం చేశారని గుర్తు చేశారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఉన్నపుడు విద్య రంగం అన్ని విధాల అభివృద్ధి చెందింది అని తెలిపారు.



# సిమెంట్ ఫ్యాక్టరీతో ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన అంబుజా సిమెంట్ కంపెనీతో ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదం ఏర్పడనుందని ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంబుజా సిమెంట్ కంపెనీకి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ..... మన తరాలు భవిష్యత్తు తరాలు బాగుండాలంటే ఆదాని గ్రూప్ నిర్మించతల పెట్టిన అంబుజ సిమెంట్ కాలుష్య పరిశ్రమను ముక్తకంఠంతో వ్యతిరేకించాలని కోరారు . ఈనెల 23 న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు ఇంటిల్లిపాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కాలుష్య సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల కరోనా కన్నా ప్రాణాంతకమైన సిల్ కోసిస్ వ్యాధితో పాటు చర్మ రోగాలు, క్యాన్సర్ ఫ్లోరోసిస్, శ్వాసకోశ, ఇతర వ్యాధులతో పాటు ఆక్సిజన్ తీసుకోలేని పరిస్థితి ఏర్పడు తుందన్నారు. పచ్చని పంట పొలాలు బీడు భూములుగా మారే ప్రమాదం ఉందన్నారు. శబ్ద కాలుష్యంతో నిద్రలేని రాత్రులు గడపవలసి వస్తుందని హెచ్చరించారు.సిమెంట్ పరిశ్రమ వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కు ఎలాంటి లాభం లేదని 100 రెట్ల నష్టమే ఎక్కువగా ఉందని వారు తెలిపారు. మన రామన్నపేట పరిసర గ్రామాలు సుభిక్షంగా ఉండాలంటే, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రజాభిప్రాయ సేకరణలో సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వ్యతిరేకించి తీరాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎండి రేహాన్, ఎండి జమీరుద్దీన్ మిర్జా ఫజల్ బేగ్, ఎండి అక్రమ్,మీర్జా బషీర్ బేగ్, ఎండి నాసర్, ఎం ఏ వాహెద్, మన్సూర్ అలీ, ఎస్.కె చాంద్ ,జానీ, మహబూబ్ అలీ ,షబ్బీర్, ఎండి అన్వర్, ఎండి ఫెరోజ్, అస్లం బేగ్, ఎండి రహీం, ఎండి తాహెర్, మిర్జా ఇనాయత్ బేగ్, మజీద్ బేగ్, అంజద్ , ఆరిఫ్ , అబ్దుల్ మాలిక్ ,నౌషేర్, అజీమ్, కరీం, అజర్, మన్నాన్, సోహెల్, రిజ్వాన్, బాసిత్, అబ్దుల్ రహమాన్, జానీ తదితరులు పాల్గొన్నారు.



# యూటర్న్ అన్ని క్లోజ్ కావటం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు

## జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి

ఆర్ అండ్ బి ట్రాఫిక్,లాండ్ ఆర్డర్ పోలీస్ అధికారుల మరియు కాలనీ సంక్షేమ సభ్యులు సమన్వయంతో విజయవాడ జాతీయ రహదారి పై ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు సర్వే మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని జాతీయ రహదారిపై సులభంగా రోడ్డు దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం కొరకు ఆర్ అండ్ బి మరియు పోలీస్ అధికారులతో కలి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి మరియు హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తో కలిసి జాతీయ రహదారి ఎం వి ఆర్ కాంట్రాక్టర్ వారికి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిన్న 16/10/2024 మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ ఢిల్లీలోని రోడ్డు రవాణా మరియు రహదారుల కేంద్ర మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరీ ని స్వయంగా కలిసి 40.00 కోట్ల నిధులతో నిర్మించే అండర్ పాసులను మల్కాజ్గిరి పార్లమెంట్ - ఎల్బీనగర్ ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు పిల్లర్స్ తో ఫ్లైఓవర్లు నిర్మించాలని 350 కోట్లు మంజూరు చేయాలని, అదేవిధంగా ఎల్.బి నగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్, హయత్ నగర్, వనస్థలిపురం మరియు భగ్యలత ప్రధానమైన ప్రాంతాలు కాబట్టి అటు ఇటు రోడ్డు దాటే ప్రజలకు కూడా ఇబ్బంది కావద్దని కేంద్ర మంత్రి కి వివరించడంతో ఈరోజు ఉదయం ఎం వి ఆర్ కాంట్రాక్టర్ కు సంబంధించిన అధికారులు స్వయంగా వచ్చి పోలీస్ అధికారాలు,స్థానిక కాలనీ సంక్షేమ సభ్యులు మరియు ప్రజల సౌకర్యార్థం సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు,లిఫ్ట్ తో కూడిన నిర్మాణం కొరకు భాగ్య సి ఆర్ ఐ డి ఏ ముందు, హెచ్డిఎఫ్సి బ్యాంక్ లెక్చరర్స్ కాలనీ ముందుబ్రిడ్జను ఏర్పాటు చేసేందుకు సర్వే చేసి నిర్ణయించడం



జరిగిందని అన్నారు.అండర్ పాస్ ఫ్లైఓవర్లు తక్కువ బడ్జెట్ తో నిర్మించడం వలన స్థానిక ప్రజలకు మరియు వ్యాపారస్తులకు చాలా ఇబ్బంది కలుగుతుందని పనమ వనస్థలిపురం వద్ద 25- జూన్-2024 రోజున నేను వెళ్లి స్వయంగా స్థానిక బిజెపి నాయకులతో కలిసి నిర్మించే పిల్లర్ ను నిర్మించొద్దని అడ్డుకొని మన స్థానిక మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి చెప్పినప్పటి నుండి తన ప్రత్యేక చొరవతో ఇప్పటివరకు రెండు నుండి మూడుసార్లు కేంద్ర మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరీ ని కలిసి 40 కోట్లతో ఉన్న నిధులను 300 కోట్లు మంజూరు చేయించి మల్కాజ్గిరి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాతీయ రహదారిపై అటు-ఇటు రోడ్డు దాటేందుకు వాహనదారులు ప్రధానంగా రోడ్డు క్రాస్ చేసేందుకు 2 నుండి 3 కిలోమీటర్ల దూరం యూటర్న్ ల వలన మరయు వ్యాపారస్తులు నష్టపోతారని ఆలోచనతో ప్రజలు పడే ఇబ్బందులను ఆలోచించి పిల్లర్లతో కూడిన ఫ్లైఓవర్లు నిర్మించాలని ప్రత్యేకంగా కోరినందుకు ఎప్పటికీ ఎల్.బి నగర్ మన్సూరాబాద్ డివిజన్ మరియు హయత్ నగర్ ప్రాంత ప్రజలందరూ రుణపడి ఉంటారని తెలియజేస్తూ వారికి మా హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు ఏసిపి రెడ్డి, ఈ ఐ గట్టు ఆర్ అండ్ బి అధికారులు డి ఈ రెడ్డి, ఏ ఈ మరయు జాతీయ రహదారి నిర్మాణ ఎం వి ఆర్ కాంట్రాక్ట్ కు సంబంధించిన అధికారులు మరియు స్థానిక కాలనీవాసులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**చేర్యాల అక్టోబర్ 17 అక్షిత ప్రతినిధి:**

వాల్మీకి జయంతి పురస్కరించుకొని గురువారం చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి అధ్యక్షతన వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమం లో వైస్ చైర్మన్ నిమ్మ రజీవ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్స్ మంగోలు చంటి, ఆడెపు నరేందర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, వార్డ్ ఆఫీసర్స్, మరియు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీస్ పూర్తి చేసిన డా. షేక్ సాదిక్‌కు సన్మానం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలానికి చెందిన నూర్ భాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గ్రామీణ వైద్యులు షేక్ సలీం కుమారుడు షేక్ సాదిక్ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చినా పట్టుదలతో ఎంబిబిఎస్ సీటు సాధించి ఐదు సంవత్సరాలు ఎంబిబిఎస్ చదువు పూర్తి చేసుకుని ఎంబిబిఎస్ పట్టా పొందిన సాదిక్ ను వారి తండ్రి అయిన షేక్ సలీం ఘనంగా సన్మానించిన నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ వారితోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు



షేక్ మీరా గోపాలపురం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ సిద్దు జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు జిల్లా కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ వలి కోటపాడు జిల్లా నాయకులు షేక్ అన్వర్ పాషా రియల్ ఎస్టేట్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షేక్ సాదిక్ మున్ముందు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# సిఆర్ఆర్ గ్రాంట్స్ నిధులు కోటి మంజూరు

**- లక్ష్మాపురం నుంచి కొత్తగూడెం వరకు**

**రామన్నపేట డిఈ శ్రీనివాస్**

రామన్నపేట అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలం లక్ష్మాపురం నుంచి కొత్తగూడెం వరకు సిఆర్ఆర్ గ్రాంట్స్ నిధులు కోటి రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా సర్వే నిర్వహించడం జరిగినదని రామన్నపేట డిఈ శ్రీనివాస్ పత్రిక ప్రకటనలో తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఏఈ గాలయ్య సిబ్బంది చంద్రశేఖర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# మృతుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన ఎర్ర రాజు అన్వేష్ లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస రెడ్డికి విషయాన్ని తెలియపరచగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులకు చేత వారికి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ పి హెచ్ సి వల్లాల సుధాకర్ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ కార్యకర్తలతో పాటు కిష్టాపురం గ్రామానికి చెందినటువంటి దేవేందర్ యాదయ్య విష్ణుమూర్తి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కాసులు ఇస్తే కమర్షియల్ కాంప్లెక్స్ ఇదేట్ట. అబ్బా

- హద్దు అదుపు లేకుండా అడ్డగోలు నిర్మాణాలు
- ఇల్లు పర్మిషన్ తీసుకుని షట్టర్ల నిర్మాణం
- మున్సిపల్ ఆదాయానికి భారీ గా గండి
- జేబులో నింపుకుంటున్న మధ్యవర్తులు
- ఖతర్నాక్ కమిషనర్ ఏం చేస్తున్నట్లు...

**అక్షిత ప్రతినిధి: ఆర్మూర్**






ఆర్మూర్,మున్సిపల్ పరిధిలోని కుక్కల గుట్ట వెనకాల షట్టర్లతో గృహ నిర్మాణం జరుగుతున్న మున్సిపల్ అధికారులు మాత్రం మౌనంగా ఉండడం వెనకాల పలు విమర్శలు వినిపిస్తున్నాయి.రోడ్డును ఆనుకునే కాంప్లెక్స్ గృహ నిర్మాణం జరుగుతున్న అటువైపు దృష్టి పెట్టకపోవడంతో మున్సిపల్ అధికారుల తీరు చర్చనీయ అంశంగా మారింది రోడ్డు వదిలిపెట్టి నిర్మాణం చేపట్టాల్సింది కానీ రోడ్డును వదలకుండానే సెట్ బ్యాక్ లేకుండానే నిర్మాణం పూర్తి కావడంతో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని ఆర్మూర్ ఎస్ బిఐ బ్యాంక్ నుండి పెర్కిట్ ప్రధాన రహదారికి బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగింది ఆ రోడ్డు వెంబడి పాఠశాలలు ఎన్నో ఉన్నాయి ప్రధానమైన మూల మలుపు దగ్గరనే ఈ కాంప్లెక్స్ గృహ నిర్మాణం ఉండడంతో రాబోవు రోజుల్లో ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని ఆ షట్టర్లలో సూపర్ మార్కెట్ గాని కిరాణా షాపులు గాని పెట్టే సూచనలు ఉంటే అక్కడ కొనుగోలుదారులు రోడ్డుపైనే వెహికల్స్ ని పెట్టి మూల మలుపు వాహనాలకు ఇబ్బంది ఎదురయ్యే పరిస్థితి అయితే ఉంటుందని స్థానికులు అంటున్నారు.

## కాసులు ఇస్తే కష్టమైన పని ఇష్టంగా చేసేస్తారా ?

ఆర్మూర్ మున్సిపాలిటీలో అడ్డగోలు నిర్మాణాలు జరుగుతున్నా పర్మిషన్ ఒకటి తీసుకుని నిర్మాణం ఒకటి చేస్తున్న పట్టించుకునే పరిస్థితి మున్సిపాలిటీలో కనిపించడం లేదు మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి కొట్టి మధ్యవర్తుల జేబులైతే ఫుల్లుగా నిండుతున్నాయి. అధికారులు అటువైపు వెళ్లకపోవడం వెళ్లిన నిర్మాణాన్ని ఆపకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది మున్సిపల్ పెద్దాయన నిర్మాణాలను చూడట్లేదా? చూస్తే ఇలాంటి పరిస్థితి ఉంటుందా రాజకీయ ఒత్తిళ్లకు తలవంచుతున్నారా? లేక ఇంకేమైనా లోపాయి కార్య ఒప్పందాలు జరుగుతున్నాయా ఆర్మూర్ అడ్డగోలు నిర్మాణాలకు అంతే లేకుండా పోతుందని రాబోవు తరాలకు విశాలమైన రోడ్లను ఇరుకుగామారే పరిస్థితి దాపురించి అవకాశం ఉంది మున్సిపల్ అధికారులు ఇప్పుడు ఇచ్చే పర్మిషన్లు క్షుణ్ణంగా పరిశీలించి నిర్మాణం దగ్గరికి వెళ్లి రోడ్లను పరిశీలించి ఆర్ అండ్ బి అధికారులను కూడా సంప్రదించి అనుమతులు ఇస్తే బాగుంటుందని ముందు తరాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనినెటిజెన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# యువత స్వయంకృషితో అభివృద్ధి చెందాలి..సీఐ చలమందరాజు



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి**

వ్యాపార రంగంలో యువత స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అల్లం ప్రభాకర్ రెడ్డి, సీఐ గజ్జ చలమంద రాజు అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన హైదరాబాదీ అమృతుల్య బెల్లం చాయ్ ని వారు గురువారం రోజు ప్రారంభించారు. రుచికరమైన టి ని అందించి వినియోగదారుల మన్నలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాల బోయిన నవీన్, బెల్లంకొండ బాలకృష్ణ, కుక్కడపు వినయ్, విజయ్, కానుగు సోమయ్య, పెండెం వెంకటరాములు, గుర్రం నర్సిరెడ్డి, రాగిరెడ్డి చంద్రారెడ్డి, కొలిపాక కృష్ణ, సొంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి పత్రం

- అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ రద్దు చేయాలి
- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం కొమ్మయిగూడెం గ్రామంలో హాని కలిగించే కాలుష్య భరితమైన కంపెనీని పూర్తి వ్యతికామని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల ఏర్పడే దుమ్ము వలన గాలి నీరు భూమి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. వీటి ద్వారా ప్రజలకు వివిధ రకాలైన శ్వాస గోస గర్భగోష మరియు అంగవైకల్యం, అదే విధంగా వ్యవసాయానికి సంబంధించి పంటల దిగుబడి తగ్గుదల ఏర్పడే అవకాశం ఉందాన్నారు. అదే విధంగా ధ్వని కాలుష్యం వలన ఈ చుట్టుపక్క ల ఉన్న గ్రామాలలోని మరియు పట్టణ కేంద్రంలో ఉన్న స్కూల్స్ మరియు హాస్పటల్ కి చాలా ఆరింతరాలు ఏర్పడే అవకాశం ఉందాన్నారు. ఈ నెల 23న ఏర్పాటు చేసే ప్రజాభిప్రాయం సేకరణను పూర్తిగా వ్యతిరేకిస్తూ అంబుజా ఆధాని కంపెనీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బందెల అశోక్, గోవర్ధన్, మల్లేష్,నరేందర్, రవి, నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# డీజే యజమానికి 30 వేల రూపాయల ఫైన్

- ఇకపై అనుమతులు లేకుండా
- డీజే నిర్వహిస్తే ఉపేక్షించబోము
- గరిడేపల్లి ఎస్ ఐ చలికంటి నరేష్

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి**

గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో ఇటీవల అనుమతులు లేకుండా డీజే నిర్వహించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే డీజే ని సీజ్ చేసి ఆ వ్యక్తిని గురువారం రోజు తహసిల్దార్ ముందు హాజరు పరచగా తహసిల్దార్ కవిత డీజే యాజమానికి 30 వేల రూపాయల జరిమానా విధించింది. అనుమతులు లేకుండా డీజే నిర్వహించమని నెల రోజుల క్రితం తహసిల్దార్ దగ్గర లక్ష రూపాయల పూచీకత్తు పై బైండోవర్ చేసిన తర్వాత కూడా డీజే నడపడం పై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేసి, డీజే ని సీజ్ చేసి తహసిల్దార్ ముందు ప్రవేశపెట్టడంతో ఆమె ఫైన్ విధించారు. ఈ సందర్భంగా గరిడేపల్లి ఎస్ ఐ నరేష్ మాట్లాడుతూ ఇకపై మండలంలో ఎవరైనా సరే అనుమతులు లేకుండా డీజే నిర్వహిస్తే కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


GOVERNMENT OF TELANGANA
TREASURY/PAO Code: 3 0 0 2
6402446649
Police
Other Receipts
Other Receipts
Other Receipts
30011002008
30000
THIRTY THOUSAND ONLY
VANKUDOTHU SRIKANTH Lachyathanda village of Garidepalli Mand 6281883227
17-10-2024
Head of Account verified
S.T.O/T.O
S.T.O/Bank Manager



# ఖమ్మం తొలి శాసన సభ్యుడు కర్నాటి క్రిష్ణయ్యకు ఘన నివాళులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం తొలి శాసన సభ్యులు కాకలు తీరిన కమ్యూనిస్టు యోధుడు నంది కొండ డ్యామ్ కొసం ప పోరాడిన నాయకులు కామ్రేడ్ కర్నాటి క్రిష్ణయ్య అని ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కొనియాడారు.గురువారం నేలకొండపల్లి మండల కేంద్రము లోని కామ్రేడ్ కర్నాటి క్రిష్ణయ్య 26 వర్ధంతి సందర్భంగా స్థూపానికి కర్నాటి కుటుంబ సభ్యులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు.కమ్యూనిస్టు పార్టీలో చేరిన నాటి నుంచి తన తుది శ్వాస విడిచే వరకు పేద ప్రజల కొరకు నిరంతరం శ్రమించి ఎర్ర జెండాను మోసిన త్యాగశీలి కర్నాటి క్రిష్ణయ్య అని అన్నారు.నైజాం పరిపాలనలో ప్రజా జీవితం చాలా దుర్భరంగా ఉండేది గ్రామాల్లో పటేల్ పట్వారీ దౌర్జన్యాలు దేశముఖ్ ల దొరల పెత్తనాలు సాగుతున్న రోజుల్లో పేద ప్రజల కోసం ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన యోధుడు కర్నాటి అని కొనియాడారు. కర్నాటి క్రిష్ణయ్య తన జీవితంలో పేదల కొరకు పోరాటం చేస్తూ జైలు జీవితం గడిపిన రోజులు ఎక్కువ అని అన్నారు.అన్నాటి రోజులలో నైజాం ప్రభుత్వం కర్నాటి క్రిష్ణయ్య ను పాట్టిస్తే 10 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు అని తెలియజేశారు.నాగర్జన సాగర్ ప్రాజెక్ట్ కొరకు ఆనాటి ప్రభుత్వం పై పోరాటంలో క్రియ సిలక పాత్ర పోషించిన నాయకుడు అని తెలియజేశారు.నేటి యువతకు కర్నాటి



స్పూర్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్ కుటుంబ సభ్యులు కర్నాటి రవీందర్ నవిన్ నళిని రాణి జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు మండల సినియర్ నాయకుడు బాగం నరసింహారావు సహాయ కార్యదర్శిలు పాల్తియా శ్రీనివాస్ మారిశెట్టి వేంకటేశ్వరరావు ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పలపాటి అశోక్ సహాయ కార్యదర్శి అలేటి మహేష్ మండల నాయకులు కాశీబోయిన అయోధ్య పోలంపల్లి నారాయణ భుక్యా రాములు అయోధ్య మాధవరావు వల్లలా కృష్ణ బోస్ చేన్నబోయిన మల్లయ్య బాలిన నారాయణ కృష్ణ వెంకన్న వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిలిం పోటీలకు ఆహ్వానం

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**వరంగల్, అక్షిత బ్యూరో**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను



పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్: పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు, యువతి, యువకులకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ మరియు అదేవిధంగా షార్ట్ ఫిల్మిలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్టు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇందుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహించబడుతాయని. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఈ మధ్య కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 22వ తేదీలోపు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను వరంగల్ పోలీసు కమిషనరేట్ పీఆర్డీఓకు అందజేయాలన్నారు.ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు,అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన,ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ,సైబర్ నేరాలు ఈవ్టీజింగ్,ర్యాగింగ్,మత్తు పదార్థాల సేవనం, వాటి అనర్థాలు ఇతర సంద ర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూ డు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. మరిన్ని వివరాల కోసం 8712685050 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ కోరారు.

# బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకోండి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తాత్కాలిక బాణాసంచా విక్రయాలకు అనుమతి కోసం ఆసక్తి కల్గిన వ్యక్తులు,సంస్థలు దరఖాస్తు చేసుకోవాలసిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్. ఓ. సి తో పాటు, ప్రవైయిటు స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అయితే స్థల యజమాని అనుమతి పత్రం, అలాగే ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబందిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం,పక్క నిర్మాణాల్లో ఏర్పాటు చేసుతున్నట్లు అయితే పక్కవారి అనుమతితో పాటు పక్క భవన బ్లూ ప్రింట్ తో



పాటు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఆదాలట్ శాఖలో ఎనిమిది వందల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జామచేసినట్లుగా బ్యాంక్ చాలన్ తో దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 23వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు బాణాసంచా అనుమతులు జారీ చేస్తారు . ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేయాలి

**సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లోమౌలిక వసతులు కల్పించాలి**

**సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

హైడ్రాతో కుదేలైన రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హైడ్రా వల్ల రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం చిన్నాభిన్నమైందని చెప్పారు. గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి నెంబర్లు ఉన్నటువంటి ఇండ్లకు రిజిస్ట్రేషన్లు చేయడం లేదని, వెంటనే ప్రభుత్వం స్పందించి రిజిస్ట్రేషన్ చేసేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నిత్యం కార్యాలయ పనుల నిమిత్తం వచ్చేటువంటి ప్రజలకు మంచినీటి వసతి, కూర్చోవడానికి కుర్చీలు లేని పరిస్థితి ఉందన్నారు. వెంటనే స్పందించి ప్రభుత్వం నూతన బిల్డింగును నిర్మించడంతోపాటు మౌలిక వసతులు కల్పించి అందుబాటులోకి తేవాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఐటీ హబ్, ఇండస్ట్రియల్ పార్క్ పునరుద్ధరించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. దినదినాభివృద్ధి చెందుతున్న సూర్యాపేట లో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ కార్యదర్శి అయితగాని మల్లయ్య గౌడ్ సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్ మందాడి గోవర్ధన్ గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ రాపర్తి జానయ్య తదితరులు పాల్గొన్నారు.



# భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు నిధులు మంజూరు చేయాలి.. మొద్దు లచ్చి రెడ్డి

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

శివారు కాలనీ ప్రాంతాల్లో ఉన్న అన్ని కాలనీలలో నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ కొరకు నిధులు మంజూరు చేయాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కలిసి గురువారం వినతపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సంధ్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని శివారు కాలనీలలో ప్రజలు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ లేక రోడ్ల నిర్మాణం చేపట్టలేకపోతున్నామని. కాలనీ రోడ్ల పైన వృద్ధులు ,మహిళలు మరియు చిన్నపిల్లలు తిరగలేని పరిస్థితుల్లో ఉన్నారని. ప్రతి నెల సెప్టిక్ ట్యాంకుల పరిశుభ్రం కోసం 3000 నుంచి 4000 రూపాయల వరకు ఖర్చు వస్తుందని. సామాన్య ప్రజలు శుభ్రం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని. కాలనీలోనీ ప్రజలు ఇల్లు నిర్మించుకునే సమయంలో పర్మిషన్ల కోసం మరియు టాక్స్ ల రూపంలో లక్షలు కడుతున్నారని కావున కనీస మౌలిక వసతులు కల్పించాలని అందులో భాగంగా భూగర్భ డ్రైనేజీ పనుల కొరకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ ని కోరడం జరిగింది.

# పారామెడిక్స్ ఆర్ ఎంపి, పిఎంపి జిల్లా నూతన అధ్యక్షుడుగా షేక్ తాజుద్దీన్



**సంగారెడ్డి అక్టోబర్ 17 అక్షిత బ్యూరో:**

సంగారెడ్డి పారామెడిక్స్ ఆర్ఎంపీ, పిఎంపి అసోసియేషన్ నూతన జిల్లా అధ్యక్షునిగా షేక్ తాజుద్దీన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అసోసియేషన్ వ్యవస్థాపకులు జి సుధాకర్ తెలిపారు. గౌరవ అధ్యక్షులు జి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీ, మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నూతన జిల్లా అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్ కు అసోసియేషన్ , కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆలయ అభివృద్ధి కోసం యాభై వేల విరాళాన్ని అందించిన జిల్లా గణేష్ నేత..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఆల్విన్ కాలనీ డివిజన్,ఎల్లమ్మ బండ దత్తాత్రేయ కాలనీలో గల శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి స్థల సేకరణలో భాగంగా 50 వేల రూపాయలు విరాళాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం విరాళంగా ఇచ్చామని తెలిపారు. ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఇంకా ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నట్టు జిల్లా గణేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగభూషణం, అరుణ్, నాయకులు పి.మహేష్, వెంకటకృష్ణ, సుధాకర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి చిత్రపటానికి నివాళులు

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయన్ అమిత్,స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పలువురు జిల్లా అధికారులు, నల్గొండ ఇంచార్జ్ ఆర్డీవో శ్రీదేవి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్ , కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.



# కీడొచ్చిందని ఊరంతా ఖాళీ






**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మనిషి అద్భుతాలు సృష్టిస్తున్న ఇంకా ప్రజల్లో అజ్ఞానపు చీకట్లు మాత్రం తొలగడం లేదు... శాస్త్ర సాంకేతిక రంగాలు కొత్త పుంతలు తొక్కుతున్న.. నేటికీ మూఢనమ్మకాలు గ్రామాలను వీడటం లేదు. అందుకు తార్కాణమే నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో ఇటీవల గ్రామంలో వరస మరణాలు సంభవించాయని గట్టిగా నమ్మారు. అనారోగ్యంతో కొంతమంది, రోడ్డు ప్రమాదంలో మరికొందరు, వయసు మళ్ళిన వారు మృత్యువాత పడ్డారని అనుమానం పెను భూతమయ్యింది. గ్రామానికి కీడు దాపరించడంతోనే ఇలాంటి అనర్ధాలు జరుగుతున్నాయని భావించిన ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కీడు పోవాలంటే సూర్యోదయాన్ని కంటే ముందే పిల్ల, పెద్దలతో సహా ఒకరోజు మొత్తం ఊరంతా ఖాళీ చేసి సూర్యస్తయం వరకు ఊరి బయట ఉండాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. దీంతో గ్రామ ప్రజలంతా పొద్దు పొడవకముందే తెల్లవారుజాము 5 గంటలకే ఇండ్లు విడిచి తాళాలు వేసి ఊరి



పొలిమేర దాటారు అక్కడే వంట వార్పు చేసుకున్నారు. దీంతో ఊరంతా నిర్మానుష్యంగా మారింది. గత పది నెలలలో చిన్న పెద్ద బేధం లేకుండా 70 మంది వరకు గ్రామస్తులు మృత్యువాత పడ్డారని దీనికి గ్రామానికి సోకిన కీడే కారణంగా భావిస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామానికి చెందిన ఉప్పలమ్మ బావిని పూడ్చి వేసిన నాటి నుండి గ్రామానికి కీడు సోకిందని అమ్మవారి ఆగ్రహంతోనే అనర్ధాలు జరుగుతున్నట్లు గ్రామస్తులు భావిస్తున్నారు.

